జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967

నిజామాబాద్ | గురువారం 30 జూలై 2026 | సంపుటి : 16 | సంచిక : 178 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558


శ్రీ పరాభవ నామ సంవత్సరం, ఆషాఢ మాసం, గ్రీష్మ ఋతువు, దక్షిణాయణం సూర్యోదయం: 5:38 । సూర్యాస్తమయం: 6:29 చంద్రోదయం: 5:41 । చంద్రాస్తమయం: 5:07 తిథి: శుద్ధ చతుర్దశి సా. 5:34 వరకు, తదుపరి పౌర్ణమి నక్షత్రం: పూర్వాషాఢ మ. 1:25 వరకు, తదుపరి ఉత్తరాషాఢ యోగం: విష్కంభం రా. 12:53 వరకు, తదుపరి ప్రీతి కరణం: వణిజ సా. 5:34 వరకు, తదుపరి భద్ర

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA  http://www.prajajyothinews.com  Mail: prajajyothidaily@gmail.com



## జలకళతో కళకళలాడుతున్న
# నిజాంసాగర్





**ఉప్పొంగుతున్న వాగులు.. రైతుల్లో కొత్త ఆశలు**

**నిజాంసాగర్, జూలై 29 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో నిజాంసాగర్ పరిసర ప్రాంతాలు జలకళను సంతరించుకున్నాయి.నిజాంసాగర్ ప్రాజెక్టులోకి వరద ప్రవాహం కొనసాగుతుండగా, బుధవారం 6,585 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైనట్లు ప్రాజెక్టు ఏఈఈ సాకేత్ తెలిపారు.ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 17.802 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 7.139 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు వెల్లడించారు.మరోవైపు ఆవిరి, లీకేజీ రూపంలో 141 క్యూసెక్కుల నీరు బయటకు వెళ్తోందన్నారు.ఇక మండలంలోని నర్సింగ్‌రావుపల్లి శివారులోని నల్లవాగు మత్తడి పొంగిపొర్లుతూ కనువిందు చేస్తోంది. నిజాంసాగర్ ప్రాజెక్టుకు అనుసంధానంగా నిర్మించిన కళ్యాణి ప్రాజెక్టు నిండుకుండలా మారడంతో అధికారులు గేట్లు ఎత్తి అదనపు వరద నీటిని నిజాంసాగర్ ప్రాజెక్టు ప్రధాన కాలువకు మళ్లించారు.మరోవైపు మహమ్మద్‌నగర్ మండలంలోని శర్కంపల్లి వాగు ఉధృతంగా ప్రవహిస్తూ సంగీతం రిజర్వాయర్‌లో కలుస్తోంది.ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు చేరుతుండటంతో వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి.వరద జలాల రాకతో ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో నీటి నిల్వలు క్రమంగా పెరుగుతుండటంతో ఆయకట్టు రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.ఈ ప్రవాహం మరికొన్ని రోజులు కొనసాగితే సాగునీటి సమస్యకు గణనీయమైన ఉపశమనం లభిస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలు వాగులు, మత్తడులు దాటే ప్రయత్నం చేయవద్దని సూచిస్తున్నారు.

# వైఎస్ఆర్ కాలనీలో సర్పంచ్ ధర్మతేజ పర్యటన





**బీర్కూర్, జూలై 29 (ప్రజాజ్యోతి ):** భారీ వర్షాలతో వైఎస్ఆర్ కాలనీలో తలెత్తిన సమస్యలను బీర్కూర్ సర్పంచ్ అరిగే ధర్మతేజ పరిశీలించారు. కాలనీలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుని, నీటి నిల్వలు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. "ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.. మీకు ఎల్లప్పుడూ నేనున్నాను" అని సర్పంచ్ భరోసా కల్పించారు.

## సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా
# తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

### ప్రజలకు మెరుగైన సేవలందించడమే పోలీసుల ప్రధాన బాధ్యత: ఎస్పీ
### పరిశుభ్రమైన స్టేషన్‌తో సమర్థవంతమైన పోలీసింగ్ సాధ్యం
### కేసులు, పిటిషన్ల నమోదు విషయంలో నిర్లక్ష్యం వహించొద్దు




**కామారెడ్డి ప్రతినిధి జూలై 29 ప్రజా జ్యోతి** సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌ను కామారెడ్డి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలను పరిశీలించి, రికార్డుల నిర్వహణ, సీసీటీఎన్ఎస్ నమోదు, ప్రజలకు అందుతున్న సేవలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

జిల్లా ఎస్పీ స్టేషన్‌లోని రిసెప్షన్, రైటర్ రూమ్, వివిధ రికార్డులు, సీసీటీఎన్ఎస్ నిర్వహణ, ఇతర విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిసరాలను సందర్శించి పరిశుభ్రత, నిర్వహణపై పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ, పరిశుభ్రమైన పోలీస్ స్టేషన్ వాతావరణం సిబ్బందిలో సానుకూల ఆలోచనలను పెంపొందించడంతో పాటు విధుల నిర్వహణలో మరింత సమర్థతను తీసుకువస్తుందని తెలిపారు. పోలీస్ స్టేషన్ నిర్వహణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పోలీసు ఉద్యోగం కేవలం ఒక విధి మాత్రమే కాదని, అది ప్రజలకు సేవ చేసే గొప్ప బాధ్యత అని ఎస్పీ పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును గౌరవంగా స్వీకరించి,

- మిగతా 2లో

# అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా

# అటవీ సిబ్బందితో సమీక్ష సమావేశం






**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి )** ఇందల్వాయి, జూలై 29: అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇందల్వాయి మండల కేంద్రంలోని ఫారెస్ట్ రేంజ్ కార్యాలయ పరిధిలో అటవీ శాఖ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారులు రవి మోహన్ బట్ మాట్లాడుతూ అడవిలో నివసించే పులులు సహా అన్ని వన్యప్రాణులకు సమగ్ర రక్షణ కల్పించడం అటవీ శాఖ సిబ్బంది ప్రధాన బాధ్యత అని తెలిపారు. అడవిలో వన్యప్రాణులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, ముఖ్యంగా వాటికి తగినంత తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వన్యప్రాణుల సంరక్షణలో ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా వ్యవహరించి అక్రమ వేట, అటవీ నరికివేత వంటి చర్యలను అరికట్టేందుకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా రవి మోహన్ బట్ మాట్లాడుతూ అడవిలోని జంతువులకు ఎలాంటి సమస్యలు రాకుండా చూడడం, వాటి సంరక్షణకు అవసరమైన అన్ని చర్యలను చేపట్టడం శాఖ లక్ష్యమని సిబ్బందికి గుర్తు చేశారు. వన్యప్రాణుల పరిరక్షణలో ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీట్ ఆఫీసర్ రాకేష్ సెక్షన్ ఆఫీసర్ సురేష్ బీటా ఆఫీసర్ గణేష్ అటవీ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత: ఇందల్వాయి రేంజ్ అధికారి రవిమోహన్ భట్

**ఇందల్వాయి పరిధిలోని పాఠశాలల్లో ఘనంగా 'అంతర్జాతీయ పులుల దినోత్సవం'**




**ఇందల్వాయి, జులై 29, ( ప్రజా జ్యోతి ):** అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా ఇందల్వాయి అటవీ రేంజ్ పరిధిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు వన్యప్రాణుల సంరక్షణపై ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించారు. ?ఇందల్వాయి, ఎల్లారెడ్డిపల్లి, ధర్పల్లి మరియు ధ్యానారం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొని విద్యార్థులకు మార్గదర్శకత్వం చేశారు. పులుల సంరక్షణకు అడవుల నరికివేతను అరికట్టడం, జీవవైవిధ్యాన్ని కాపాడుకోవడం మరియు పర్యావరణ సమతుల్యతను సాధించడం ఎంతైనా అవసరమని ఈ సందర్భంగా వివరించారు. ?ఈ సందర్భంగా ఇందల్వాయి రేంజ్ అధికారి రవిమోహన్ భట్ మాట్లాడుతూ... వన్యప్రాణుల అక్రమ వేట, విద్యుత్ తీగలు అమర్చి జంతువులను హతమార్చడం వంటి చర్యలు తీవ్రమైన నేరమని తెలిపారు. అటవీ జంతువుల సంరక్షణ చట్టం–1972 ప్రకారం ఇలాంటి చట్టవ్యతిరేక పనులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారులు తుకారాం రాథోడ్, భాస్కర్, ప్రతాప్, మానస, సురేందర్, అబ్దుల్ అతీఫ్, ప్రభాకర్ తో పాటు బీటు అధికారులు రాకేష్, ప్రవీణ్, నాగేష్, వంశీ, శ్రీకాంత్, సందీప్, నవీన్‌రాజ్, శివ, సతీష్, ఖదీర్, వందన, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఒరిగిన ఆర్టీసీ బస్సు

**తృటిలో తప్పిన పెను ప్రమాదం..**

**40 మందికి పైగా ప్రయాణికులు క్షేమం**

**పైప్‌లైన్ పనుల కోసం తవ్వి పూడ్చిన రహదారే ప్రమాదానికి కారణమని స్థానికుల ఆరోపణ**

**కామారెడ్డి, ప్రతినిధి జూలై 29 (ప్రజా జ్యోతి )** కామారెడ్డి నుంచి గిద్ద గ్రామానికి బుధవారం ఉదయం బయలుదేరిన ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురికావడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు , పైప్‌లైన్ పనుల కోసం ఇటీవల తవ్వి తిరిగి పూడ్చిన మట్టి ఒక్కసారిగా కుంగిపోవడంతో బస్సు ఒక్కవైపు ఒరిగిపోయింది. ఈ వడ్లూరు వద్ద ఘటన చింతా చెట్టు సమీపంలో చోటుచేసుకుంది. బస్సులో సుమారు 40 మందికి పైగా ప్రయాణికులు ప్రయాణిస్తున్నట్లు సమాచారం. ఒక్కసారిగా బస్సు ఒరిగిపోవడంతో ప్రయాణికులు ఆందోళనకు



వేశారు. అయితే డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించి బస్సును నియంత్రించడంతో పెను ప్రమాదం తప్పింది. అదృష్టవశాత్తూ ఎవరికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఘటన విషయం తెలిసిన వెంటనే స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని ప్రయాణికులకు సహాయం అందించారు. అనంతరం సంబంధిత అధికారులు, ఆర్టీసీ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. బస్సులో ఉన్న ప్రయాణికులను సురక్షితంగా దింపి ప్రత్యామ్నాయ వాహనాల ద్వారా వారి గమ్యస్థానాలకు పంపించారు. స్థానికుల కథనం ప్రకారం, పైప్‌లైన్ పనుల కోసం రహదారి పక్కన తవ్వకాలు చేపట్టి అనంతరం సక్రమంగా పూడ్చకపోవడంతో మట్టి బలహీనపడిందని, అదే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని ఆరోపిస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు రహదారి మరమ్మతులపై నిర్లక్ష్యం వహించడం వల్ల ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనతో కొంతసేపు ఆ మార్గంలో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. క్రేన్ సహాయంతో బస్సును బయటకు తీసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ప్రమాదంపై అధికారులు విచారణ చేపట్టగా, రహదారి పరిస్థితిపై పూర్తిస్థాయి నివేదిక సిద్ధం చేయనున్నట్లు తెలిసింది. ఈ ఘటన మరోసారి గ్రామీణ ప్రాంతాల్లో పైప్‌లైన్ పనుల అనంతరం రహదారులను నాణ్యతగా పునరుద్ధరించాల్సిన అవసరాన్ని గుర్తు చేసింది. సంబంధిత శాఖలు తక్షణమే చర్యలు తీసుకుని ప్రమాదకరంగా ఉన్న రహదారులను బలోపేతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ఇందల్వాయిలో తెలంగాణ జలసిరి గ్రామసభ నిర్వహణ



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి )** ఇందల్వాయి, జూలై 29: ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి తాండ గ్రామపంచాయతీ పరిధిలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సుదర్శన్ నాయక్ ఆధ్వర్యంలో తెలంగాణ జలసిరి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సుదర్శన్ నాయక్ మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న ఇంకుడు గుంతలు, నీటి కుంటలు, పంట కుంటలు వంటి సంక్షేమ పథకాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. భూగర్భ జలాలు రోజురోజుకూ అడుగంటిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తీసుకొచ్చిన జల సంరక్షణ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, గ్రామస్థులంతా ఏకతాటిపై నిలిచి సహకరించాలని ఆయన కోరారు. నీటి సంరక్షణతో పాటు వర్షపు నీటిని భూగర్భంలోకి చేరేలా చర్యలు తీసుకోవడం ద్వారా భవిష్యత్ తరాలకు నీటి వనరులను కాపాడుకోవచ్చుని త్యన వివరించారు. గ్రామసభలో పాల్గొన్న ఉప సర్పంచ్ బాలచందర్. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆర్ రవి. వి డి సి చైర్మన్ రాజు. పంచాయతీ సెక్రటరీ జాస్మిన్. స్పెషల్ ఆఫీసర్ సునీత. వాడు నెంబర్లు. కిషన్. అనిత. భాస్కర్. కల లతా. మారు తాండ సదర్ పెద్దమనిషి కరోవర్ అధికారులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సాటాపూర్‌లో తెలంగాణ జలసరిపై గ్రామసభ.



**రెంజల్, జులై 29(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలోని సాటాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామసభ ను మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు సర్పంచ్ లచ్చావార్ సుహాసినినితిన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంపీఓ గిరిజ రాణి హాజరై మాట్లాడారు. తెలంగాణ జలసిరి కార్యక్రమం ముఖ్య ఉద్దేశం భూగర్భ జలాలను పెంపొందించడం అని ఆమె తెలిపారు. వర్షపు నీటిని వృథా కాకుండా ప్రతి ఇంటి వద్ద ఒక ఇంకుడు గుంత నిర్మించుకోవాలని ప్రజలకు సూచించారు. అలాగే బోర్లకు రీఛార్జ్ పిట్లు ఏర్పాటు చేయడం, వ్యవసాయ పొలాల వద్ద నీటి కుంటలను నిర్మించడం ద్వారా వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలని వివరించారు. ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించాలని, నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎంపీ ఓ అన్నారు. ఈ సమావేశంలో పంచాయతీ సెక్రెటరీ రాంరెడ్డి,వార్డ్ మెంబెర్స్ దెబ్బడ రాజు, గంగాధర్, అశోక్, గ్రామ ప్రజలు, పంచాయతీ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ఆశవర్కర్లు, వైద్య సిబ్బంది, ఐకేపీ సిబ్బంది,ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జలసిరి కార్యక్రమంపై గ్రామసభ నిర్వహణ



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి )** ఇందల్వాయి, జూలై 29: ఇందల్వాయి మండల కేంద్రంలోని చంద్రాయన్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామసభ అధ్యక్షుడు అరటి రఘు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తహసీల్దార్ బాలయ్య హాజరై మాట్లాడారు. తెలంగాణ జలసిరి కార్యక్రమం ముఖ్య ఉద్దేశం భూగర్భ జలాలను పెంపొందించడం అని ఆయన తెలిపారు. వర్షపు నీటిని వృథా కాకుండా ప్రతి ఇంటి వద్ద ఒక ఇంకుడు గుంత నిర్మించుకోవాలని ప్రజలకు సూచించారు. అలాగే బోర్లకు రీఛార్జ్ పిట్లు ఏర్పాటు చేయడం, వ్యవసాయ పొలాల వద్ద నీటి కుంటలను నిర్మించడం ద్వారా వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలని వివరించారు. ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించాలని, నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తహసీల్దార్ బాలయ్య అన్నారు. ఈ సమావేశంలో గ్రామ ఉప సర్పంచ్ సంజీవ్ గౌడ్. వివో ఏ నరసవ. వార్డ్ మెంబర్లు బాలయ్య. సతీష్. కిష్టయ్య. రాజన్న. శ్రీనివాస్. దేవ గౌడ్. భూమయ్య. సాయికుమార్. శ్రీనివాస్ రెడ్డి. శ్రీధర్ గౌడ్. అంగన్వాడీ టీచర్. ఆశ వర్కర్లు ప్రజలు, గ్రామ పంచాయతీ ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండల ఎంపీ ఓ ఆధ్వర్యంలో తెలంగాణ జలసరి పై గ్రామ సభ నిర్వహించడం జరిగింది.



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి )** ఇందల్వాయి, జూలై 29: ఇందల్వాయి మండల కేంద్రంలోని తిరుమన్ పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామసభ అధ్యక్షుడు చింతల కిషన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంపీ ఓ శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. తెలంగాణ జలసిరి కార్యక్రమం ముఖ్య ఉద్దేశం భూగర్భ జలాలను పెంపొందించడం అని ఆయన తెలిపారు. వర్షపు నీటిని వృథా కాకుండా ప్రతి ఇంటి వద్ద ఒక ఇంకుడు గుంత నిర్మించుకోవాలని ప్రజలకు సూచించారు. అలాగే బోర్లకు రీఛార్జ్ పిట్లు ఏర్పాటు చేయడం, వ్యవసాయ పొలాల వద్ద నీటి కుంటలను నిర్మించడం ద్వారా వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలని వివరించారు. ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించాలని, నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎంపీ ఓ శ్రీనివాస్ అన్నారు. ఈ సమావేశంలో గ్రామ ఉప సర్పంచ జరుగు రవి పంచాయతీ సెక్రెటరీ వార్డ్ మెంబర్ క్రాంతి. భాస్కర్. శంకర్ గౌడ్. తెడ్డు సాయిలు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బాలకృష్ణ. సి ఏ కవిత. కారోబార్ నరేందర్. ఏఎన్ఎం నిర్మల రాణి. భానుప్రియ వార్డ్ మెంబర్లు , గ్రామ ప్రజలు పంచాయతీ సిబ్బంది ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జలసిరి గ్రామసభ ప్రత్యేక సమావేశం నిర్వహణ



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి)** ఇందల్వాయి, జూలై 29: ఇందల్వాయి మండల కేంద్రంలోని గంగారం తండా గ్రామపంచాయతీ పరిధిలో తెలంగాణ జలసిరి కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సంగీత దిలీప్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన జలసిరి కార్యక్రమం గ్రామాల్లో భూగర్భ జలాలను పెంపొందించేందుకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఇంకుడు గుంతలు, పంట కుంటలు, బోరు రీఛార్జ్ వంటి కార్యక్రమాల ద్వారా భూగర్భ జలాలు పెరిగి, రైతులకు నీటి కొరత సమస్య తగ్గుతుందని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం నీటి లభ్యత లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తీసుకొచ్చిన ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ స్వాగతించి విజయవంతం చేయాలని కోరారు. గ్రామ ప్రజలు, రైతులు గ్రామపంచాయతీకి పూర్తి సహకారం అందించి, ప్రభుత్వం సూచించిన జల సంరక్షణ చర్యలను అమలు చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. గ్రామసభలో గ్రామ సర్పంచ్ సంగీత దిలీప్. ఉప సర్పంచ్ ధూమ. వార్డ్ మెంబర్ బుజ్జీ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు కాజా పాషా. మాజీ ఉపసర్పంచ్ తాజుద్దీన్. అంగన్వాడీ టీచర్ శారద. ఆశ వర్కర్ జ్యోతి. వివో ఏ. అబ్బు పంచాయతీ సెక్రటరీ సుధాకర్. కారోబార్ శీను.అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, గ్రామస్థులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయడానికి తమ సహకారం అందిస్తామని తెలిపారు.

# రాఘవపూర్‌లో జలసిరి కార్యక్రమంపై విస్తృత గ్రామసభ

**ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం**

**నీటి సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం అవసరం**

**సర్పంచ్ ఎడ్ల వినీల నరేష్**



**కామారెడ్డి ప్రతినిధి జూలై 29 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలంలోని రాఘవపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న జలసిరి కార్యక్రమంపై బుధవారం గ్రామసభను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రజలకు సురక్షితమైన తాగునీటి ప్రాధాన్యం, నీటి వనరుల పరిరక్షణ, వర్షపు నీటి సంరక్షణ, గ్రామీణ తాగునీటి వ్యవస్థ అభివృద్ధి వంటి అంశాలపై అధికారులు సమగ్రంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలోని ప్రతి కుటుంబానికి నాణ్యమైన, సురక్షితమైన తాగునీటిని అందించాలనే సంకల్పంతో జలసిరి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. గ్రామాల్లో ఉన్న చెరువులు, బోర్‌వెల్లు, హెడ్‌ట్యాంకులు, ఓవర్‌హెడ్ రిజర్వాయర్లు, పైప్‌లైన్లను ఆధునికీకరించి తాగునీటి సరఫరాను మరింత మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి కొరతను పూర్తిగా నివారించి, ప్రతి ఇంటికీ నిరంతరాయంగా స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. నీరు ప్రకృతి ప్రసాదించిన అమూల్యమైన వనరని, దానిని ప్రతి ఒక్కరూ పొదుపుగా వినియోగించాలని గ్రామస్తులకు సూచించారు. ఇంటి వద్ద అవసరానికి మించిన నీటిని వృథా చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పైప్‌లైన్లలో ఎక్కడైనా లీకేజీలు కనిపించిన వెంటనే గ్రామపంచాయతీ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. నీటి వృథాను అరికట్టడంలో ప్రజల సహకారం ఎంతో కీలకమని వివరించారు. వర్షపు నీటిని భూగర్భ జలాల్లోకి చేరేలా ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామంలోని చెరువులు, కుంటలు, ఇతర నీటి వనరులను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి గ్రామస్థుడి బాధ్యత అని తెలిపారు. నీటి వనరుల పరిరక్షణతోనే భవిష్యత్ తరాలకు తాగునీటి కొరత లేకుండా చూడవచ్చని పేర్కొన్నారు. స్వచ్ఛమైన తాగునీరు ప్రజల ఆరోగ్యానికి ఎంతో అవసరమని, కలుషిత నీటి వల్ల అనేక వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉంటుందని అధికారులు వివరించారు. అందువల్ల ప్రతి కుటుంబం పరిశుభ్రమైన నీటినే వినియోగించాలని, గ్రామంలో నీటి సంరక్షణ ఉద్యమంగా కొనసాగాలని పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడ్ల వీనిల నరేష్, ఉపసర్పంచ్ నరేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి మాధవీలత, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామంలోని వివిధ శాఖల అధికారులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువకులు, మహిళలు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామసభలో జలసిరి కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రజలందరూ బాధ్యతగా వ్యవహరించాలని, నీటి వనరుల సంరక్షణ, తాగునీటి పొదుపు, వర్షపు నీటి నిల్వ వంటి అంశాలను ప్రతి కుటుంబం ఆచరణలో పెట్టాలని అధికారులు పిలుపునిచ్చారు.

# అనాథ చిన్నారులకు అండగా యూత్ ఫర్ సేవ -- ఐఎస్ఆర్‌డీ







**గ్రామీణ విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ**

**చిన్నారుల చదువుకు చేయూత**

**కామారెడ్డి ప్రతినిధి జూలై 29 (ప్రజా జ్యోతి)** యూత్ ఫర్ సేవ సహకారంతో ఇన్‌స్పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ (ఐఎస్ఆర్‌డీ), సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలోని మర్కల్, ధర్మారావుపేట్ గ్రామాలకు చెందిన తల్లిదండ్రులు లేని బాలబాలికలకు బుధవారం విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్ పుస్తకాలు, జ్యామెట్రీ బాక్స్‌లు, డ్రాయింగ్ బుక్స్ అందజేశారు. ఆర్థికంగా వెనుకబడిన, అనాథ చిన్నారులు ఎలాంటి ఆటంకాలు లేకుండా విద్యను కొనసాగించేందుకు అవసరమైన సహాయాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. మర్కల్ సర్పంచ్ ప్రియాంక సుభాష్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. గ్రామ పాఠశాల విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించిన యూత్ ఫర్ సేవ, సామాజిక సమరసత వేదిక, ఐఎస్ఆర్‌డీ సంస్థలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ధర్మారావుపేట్ సర్పంచ్ షేక్ ఉమర్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో సమాజం భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. సేవా సంస్థలు, దాతలు సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. సమాజం మనకేమిచ్చిందనే దానికంటే, సమాజానికి మనం ఏమి చేయగలమన్న ఆలోచనతో ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో కష్టపడి చదివి విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. మండల విద్యాధికారి యూసెఫ్ మాట్లాడుతూ, అవసరాన్ని గుర్తించి నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మారావుపేట్ సర్పంచ్ షేక్ ఉమర్, మండల విద్యాధికారి యూసెఫ్, మర్కల్ సర్పంచ్ ప్రియాంక సుభాష్ రెడ్డి, ఉపసర్పంచ్ గుర్రపు లింగం, యూత్ ఫర్ సేవ ప్రతినిధులు, సామాజిక సమరసత వేదిక సభ్యులు, ఐఎస్ఆర్‌డీ ప్రతినిధులు సోలంకి రవళి, అమృత రాజేందర్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు దయానంద్, సౌమ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి గోదావరి, గ్రామ పెద్దలు ఆంజనేయులు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినుల ప్రతిభా పతాకం

**బంగారు, వెండి, కాంస్య పతకాలతో మెరిసిన మర్కల్ గురుకుల కళాశాల క్రీడాకారిణులు**

**విద్యార్థినుల విజయాలపై ప్రిన్సిపాల్ డాక్టర్ సి. శోభారాణి హర్షం**



**కామారెడ్డి ప్రతినిధి జూలై 29 ప్రజా జ్యోతి** జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచి పలు పతకాలను సాధించారు. క్రీడా రంగంలో తమ ప్రతిభను నిరూపించుకుంటూ కళాశాలకు, జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం మర్కల్ గ్రామంలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థినులు ఈ నెల 27వ తేదీన కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీల్లో పాల్గొన్నారు. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచి విజయాలను సొంతం చేసుకున్నారు. జిల్లాలోని పలువురు క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో మర్కల్ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ముఖ్యంగా జావెలిన్ త్రో ఉమెన్స్ విభాగంలో ఎం. అమృత అద్భుత ప్రదర్శన చేసి గోల్డ్ మెడల్ సాధించింది. అండర్-20 విభాగంలో బి. నవ్య తన ప్రతిభతో బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. అదేవిధంగా అండర్-18 విభాగంలో కే. స్వప్న పోటీలో రాణించి సిల్వర్ మెడల్ సాధించగా, ఎం. మహేశ్వరి క్రీడా స్ఫూర్తితో పోరాడి బ్రాంజ్ మెడల్ సాధించింది. నలుగురు విద్యార్థినులు పతకాలు సాధించడం పట్ల కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థినుల విజయాల సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. శోభారాణి మాట్లాడుతూ క్రమశిక్షణ, కృషి, పట్టుదలతో విద్యార్థినులు క్రీడల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా విద్యార్థినులను ప్రోత్సహిస్తూ వారి ప్రతిభను వెలికితీసేందుకు కళాశాల ఎల్లప్పుడూ సహకరిస్తుందని తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్. కృష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థినులు సాధించిన విజయాలు ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఫిజికల్ డైరెక్టర్ రమాదేవి మాట్లాడుతూ విద్యార్థినులు క్రమం తప్పకుండా సాధన చేయడం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ సి. శోభారాణి, వైస్ ప్రిన్సిపాల్ ఎస్. కృష్ణవేణి, ఫిజికల్ డైరెక్టర్ రమాదేవి, అధ్యాపక బృందం కలిసి విజేతలైన విద్యార్థినులను ఘనంగా అభినందించారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో కూడా రాణించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. మర్కల్ గురుకుల కళాశాల విద్యార్థినుల క్రీడా విజయాలు జిల్లాలో ప్రత్యేక గుర్తింపు పొందాయి.

# ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణపై సమీక్ష

**ఆగస్టు 3 నాటికి డిజిటలైజేషన్ పూర్తి చేయాలి**

**పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణపై ప్రధాన ఎన్నికల అధికారి కీలక ఆదేశాలు**



**కామారెడ్డి, ప్రతినిధి జూలై 29 (ప్రజా జ్యోతి)** ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్--2026) కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి, నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 3, 2026 నాటికి పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి జిల్లా ఎన్నికల అధికారులు, కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులు, కలెక్టర్లతో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ (రేషనలైజేషన్/రీ సీరియలైజేషన్) ప్రక్రియపై కీలక సూచనలు చేశారు. ఒక్కో పోలింగ్ స్టేషన్‌లో 1,200 మందికి మించకుండా ఓటర్లు ఉండేలా అవసరమైన చోట పోలింగ్ స్టేషన్లను పునర్వ్యవస్థీకరించాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. అలాగే ఓటర్ల నమోదు, ఎన్యూమరేషన్ ఫారాల పరిశీలన, డిజిటలైజేషన్, పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ తదితర కార్యక్రమాలను నిర్దేశిత కాలపట్టిక ప్రకారం పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్--2026) కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహిస్తున్నామని తెలిపారు. మ్యాపింగ్ చేసిన డేటా ఆధారంగా ఎన్యూమరేషన్ ఫారాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని, నిర్ణీత గడువులోగా 100 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేసేలా అన్ని చర్యలు చేపట్టామని వెల్లడించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీ విక్టర్, కామారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్, ఎన్నికల శాఖ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ నియామకాల్లో పూర్తి పారదర్శకత

**టీచర్, ఆయా పోస్టుల సర్టిఫికెట్ వెరిఫికేషన్**

**పరిశీలించిన జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఐ. ప్రసన్న**

**మధ్యవర్తులను నమ్మొద్దని అభ్యర్థులకు సూచన**



**కామారెడ్డి, ప్రతినిధి జూలై 29 (ప్రజా జ్యోతి)** మహిళా శిశు సంక్షేమ శాఖలో భర్తీ చేయనున్న అంగన్వాడీ టీచర్, అంగన్వాడీ ఆయా పోస్టుల నియామక ప్రక్రియను పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నామని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఐ. ప్రసన్న తెలిపారు. ఎల్లారెడ్డి ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సర్టిఫికెట్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వెరిఫికేషన్ ప్రక్రియలో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, నోటిఫికేషన్‌లో పేర్కొన్న అర్హతలు, శాఖ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి దరఖాస్తు, సర్టిఫికెట్‌ను క్షుణ్ణంగా పరిశీలించాలని సంబంధిత సీడీపీవోలను ఆదేశించారు. ఈ సందర్భంగా ఐ. ప్రసన్న మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నియామక ప్రక్రియను పూర్తిగా నిబంధనల ప్రకారమే నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని ఐదు ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో మొత్తం 95 అంగన్వాడీ టీచర్ పోస్టులు, 95 అంగన్వాడీ ఆయా పోస్టుల భర్తీకి సర్టిఫికెట్ వెరిఫికేషన్ కొనసాగుతోందన్నారు. అభ్యర్థులు ఎలాంటి మధ్యవర్తులను నమ్మవద్దని, నియామకాల పేరుతో ఎవరైనా డబ్బులు డిమాండ్ చేసినా లేదా తప్పుడు హామీలు ఇచ్చినా వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత సీడీపీవో కార్యాలయాన్ని నేరుగా సంప్రదించాలని, అవసరమైన సమాచారాన్ని శాఖ సిబ్బంది అందుబాటులో ఉంచుతున్నారని తెలిపారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ తేదీలు, ఇతర వివరాలను గ్రామాల్లో చాటింపు, వివిధ సమాచార మాధ్యమాల ద్వారా అభ్యర్థులకు విస్తృతంగా తెలియజేస్తున్నట్లు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి పేర్కొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**సదాశివనగర్ ఎస్సై పుష్పరాజ్**




**సూచనలు, జూలై 29 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సదాశివనగర్ ఎస్సై పుష్పరాజ్ కోరారు. నిరంతర వర్షాల కారణంగా వాగులు, వంకలు, చెరువులు పొంగిపొర్లుతున్న పరిస్థితులు ఉన్నందున ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించకుండా ప్రతి ఒక్కరూ భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఎస్సై పుష్పరాజ్ మాట్లాడుతూ వర్షాల సమయంలో ప్రమాదాలను నివారించేందుకు ప్రజలు అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. పాతవి, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్న వారు వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. విద్యుత్ స్తంభాలు, తెగిపోయిన విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్దకు వెళ్లరాదని, అలాంటి ప్రాంతాలను గమనించిన వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు.ల పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు, చెరువులు, కాలువలను ఎట్టి పరిస్థితుల్లోనూ దాటేందుకు ప్రయత్నించవద్దని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితులు మినహా ప్రజలు ఇళ్లలోనే ఉండటం మంచిదని, చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారి ఆరోగ్యంపై కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే తల్లిదండ్రులు తమ పిల్లలను చెరువుల గట్లు, వాగుల పరిసర ప్రాంతాలు, వరద నీరు ప్రవహిస్తున్న ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తగా పర్యవేక్షించాలని కోరారు. వర్షాల కారణంగా ఎవరైనా నదులు, వాగులు లేదా ఇతర ప్రాంతాల్లో చిక్కుకున్నా, ప్రమాదంలో ఉన్నట్లు గుర్తించినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా అత్యవసర సేవలకు సమాచారం అందించాలని తెలిపారు. మండల ప్రజలందరూ అప్రమత్తంగా వ్యవహరిస్తూ జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ, రెవెన్యూ అధికారులు జారీ చేసే సూచనలను పాటించాలని ఎస్సై పుష్పరాజ్ విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతోనే ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించడం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.

# సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

-మొదటిపేజీ తరువాయి

నిష్పాక్షికంగా విచారణ జరిపి బాధితులకు సత్వర న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
పోలీస్ స్టేషన్‌లో నమోదయ్యే ప్రతి కేసు, ప్రతి పిటిషన్‌ను తప్పనిసరిగా సీసీటీఎన్ఎస్‌లో నమోదు చేసి ఎప్పటికప్పుడు నవీకరించాలని స్పష్టం చేశారు. రికార్డుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని అధికారులకు సూచించారు.
నేర నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా గ్రామాల్లో పనిచేసే వి.పి.ఓలు తరచూ తమ పరిధిలోని గ్రామాలను సందర్శించి స్థానిక పరిస్థితులపై అవగాహన పెంచుకోవాలని ఎస్పీ తెలిపారు. ఏదైనా కీలక సమాచారం అందిన వెంటనే ఉన్నతాధికారులకు చేరవేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు, అనుమానిత వ్యక్తుల కదలికలు, వారి కార్యకలాపాలపై నిరంతర నిఘా కొనసాగించాలని ఆదేశించారు. నేరాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడమే పోలీసుల ప్రధాన లక్ష్యంగా ఉండాలని పేర్కొన్నారు.
సిబ్బంది వ్యక్తిగత క్రమశిక్షణపై సూచనలు
ప్రతి పోలీసు ఉద్యోగి తన ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు కుటుంబ సభ్యులతో సమయం గడపాలని ఎస్పీ సూచించారు. పిల్లల్లో మంచి విలువలు, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన ఆలోచనా విధానాన్ని పెంపొందించేలా తల్లిదండ్రులు ఆదర్శంగా ఉండాలని తెలిపారు.
జూదం, ఆన్‌లైన్ గేమింగ్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని, వ్యక్తిగత క్రమశిక్షణే వృత్తిపరమైన నిబద్ధతకు పునాది అని అన్నారు.
జిల్లా కార్యాలయం నుంచి వచ్చే సూచనలు సిబ్బందికి రోల్‌కాల్‌లో సక్రమంగా తెలియజేస్తున్నారా అనే విషయాన్ని ఎస్పీ స్వయంగా పోలీసు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విధుల నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకుని వారికి పలు సూచనలు చేశారు.
సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ప్రతి పోలీసు ఉద్యోగి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని, పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకువచ్చేలా సేవలందించాలని ఎస్పీ రాజేష్ చంద్ర సూచించారు.
ఈ కార్యక్రమంలో సదాశివనగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ బి. సంతోష్ కుమార్, సదాశివనగర్ ఎస్ఐ శ్రీ ఎం. పుష్పరాజ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గర్గుల్ గ్రామంలో జలసిరి కార్యక్రమంపై విస్తృత గ్రామసభ

**ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం**
**నీటి సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం అవసరం**
**సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్**



**కామారెడ్డి ప్రతినిధి జూలై 29 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలంలోని గర్గుల్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న జలసిరి కార్యక్రమంపై బుధవారం గ్రామసభను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రజలకు సురక్షితమైన తాగునీటి ప్రాధాన్యం, నీటి వనరుల పరిరక్షణ, వర్షపు నీటి సంరక్షణ, గ్రామీణ తాగునీటి వ్యవస్థ అభివృద్ధి వంటి అంశాలపై అధికారులు సమగ్రంగా అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలోని ప్రతి కుటుంబానికి నాణ్యమైన, సురక్షితమైన తాగునీటిని అందించాలనే సంకల్పంతో జలసిరి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. గ్రామాల్లో ఉన్న చెరువులు, బోర్‌వెల్లు, హెడ్‌ట్యాంకులు, ఓవర్‌హెడ్ రిజర్వాయర్లు, పైప్‌లైన్లను ఆధునికీకరించి తాగునీటి సరఫరాను మరింత మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి కొరతను పూర్తిగా నివారించి, ప్రతి ఇంటికీ నిరంతరాయంగా స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.
నీరు ప్రకృతి ప్రసాదించిన అమూల్యమైన వనరని, దానిని ప్రతి ఒక్కరూ పొదుపుగా వినియోగించాలని గ్రామస్తులకు సూచించారు. ఇంటి వద్ద అవసరానికి మించిన నీటిని వృథా చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పైప్‌లైన్లలో ఎక్కడైనా లీకేజీలు కనిపించిన వెంటనే గ్రామపంచాయతీ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. నీటి వృథాను అరికట్టడంలో ప్రజల సహకారం ఎంతో కీలకమని వివరించారు. వర్షపు నీటిని భూగర్భ జలాల్లోకి చేరేలా ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామంలోని చెరువులు, కుంటలు, ఇతర నీటి వనరులను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి గ్రామస్థుడి బాధ్యత అని తెలిపారు. నీటి వనరుల పరిరక్షణతోనే భవిష్యత్ తరాలకు తాగునీటి కొరత లేకుండా చూడవచ్చని పేర్కొన్నారు. స్వచ్ఛమైన తాగునీరు ప్రజల ఆరోగ్యానికి ఎంతో అవసరమని, కలుషిత నీటి వల్ల అనేక వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉంటుందని అధికారులు వివరించారు. అందువల్ల ప్రతి కుటుంబం పరిశుభ్రమైన నీటినే వినియోగించాలని, గ్రామంలో నీటి సంరక్షణ ఉద్యమంగా కొనసాగాలని పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్ ఉపసర్పంచ్ ప్రవీణ్ గ్రామపంచాయతీ కార్యదర్శి శోభ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామంలోని వివిధ శాఖల అధికారులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువకులు, మహిళలు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామసభలో జలసిరి కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రజలందరూ బాధ్యతగా వ్యవహరించాలని, నీటి వనరుల సంరక్షణ, తాగునీటి పొదుపు, వర్షపు నీటి నిల్వ వంటి అంశాలను ప్రతి కుటుంబం ఆచరణలో పెట్టాలని అధికారులు పిలుపునిచ్చారు.

# ఢిల్లీ డెవలప్మెంట్ అథారిటీలో ఉద్యోగం సాధించిన బీర్కూర్ విద్యార్థి విఠల్




**బీర్కూర్, జూలై 29 (ప్రజాజ్యోతి ):** ఆర్థిక ఇబ్బందులను అధిగమించి బీర్కూర్‌కు చెందిన విఠల్ ఢిల్లీ డెవలప్మెంట్ అథారిటీ (ఱఱూ)లో అధికారిగా ఉద్యోగం సాధించాడు. స్థానిక ప్రగతి స్కూల్‌లో చదివిన విఠల్, కూలి పనులు చేస్తూ ఎంఎస్సీ, పీహెచ్‌డీ పూర్తి చేసి ఈ ఘనత సాధించాడు. విఠల్ విజయం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని డాన్ బాస్కో ఇంటర్నేషనల్ స్కూల్ నిర్వాహకులు రాధాకృష్ణ అభినందించారు.

# గూడెం గ్రామంలో జలసిరి కార్యక్రమంపై విస్తృత గ్రామసభ

**ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం**
**నీటి సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం అవసరం**
**సర్పంచ్ యాదగిరి గౌడ్ గౌడ్**



**కామారెడ్డి ప్రతినిధి జూలై 29 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలంలోని గూడెం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న జలసిరి కార్యక్రమంపై బుధవారం గ్రామసభను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రజలకు సురక్షితమైన తాగునీటి ప్రాధాన్యం, నీటి వనరుల పరిరక్షణ, వర్షపు నీటి సంరక్షణ, గ్రామీణ తాగునీటి వ్యవస్థ అభివృద్ధి వంటి అంశాలపై అధికారులు సమగ్రంగా అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలోని ప్రతి కుటుంబానికి నాణ్యమైన, సురక్షితమైన తాగునీటిని అందించాలనే సంకల్పంతో జలసిరి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. గ్రామాల్లో ఉన్న చెరువులు, బోర్‌వెల్లు, హెడ్‌ట్యాంకులు, ఓవర్‌హెడ్ రిజర్వాయర్లు, పైప్‌లైన్లను ఆధునికీకరించి తాగునీటి సరఫరాను మరింత మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి కొరతను పూర్తిగా నివారించి, ప్రతి ఇంటికీ నిరంతరాయంగా స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.
నీరు ప్రకృతి ప్రసాదించిన అమూల్యమైన వనరని, దానిని ప్రతి ఒక్కరూ పొదుపుగా వినియోగించాలని గ్రామస్తులకు సూచించారు. ఇంటి వద్ద అవసరానికి మించిన నీటిని వృథా చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పైప్‌లైన్లలో ఎక్కడైనా లీకేజీలు కనిపించిన వెంటనే గ్రామపంచాయతీ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. నీటి వృథాను అరికట్టడంలో ప్రజల సహకారం ఎంతో కీలకమని వివరించారు.
వర్షపు నీటిని భూగర్భ జలాల్లోకి చేరేలా ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామంలోని చెరువులు, కుంటలు, ఇతర నీటి వనరులను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి గ్రామస్థుడి బాధ్యత అని తెలిపారు. నీటి వనరుల పరిరక్షణతోనే భవిష్యత్ తరాలకు తాగునీటి కొరత లేకుండా చూడవచ్చని పేర్కొన్నారు.
స్వచ్ఛమైన తాగునీరు ప్రజల ఆరోగ్యానికి ఎంతో అవసరమని, కలుషిత నీటి వల్ల అనేక వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉంటుందని అధికారులు వివరించారు. అందువల్ల ప్రతి కుటుంబం పరిశుభ్రమైన నీటినే వినియోగించాలని, గ్రామంలో నీటి సంరక్షణ ఉద్యమంగా కొనసాగాలని పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యదాగిరి గౌడ్ ఉపసర్పంచ్ గ్రామపంచాయతీ కార్యదర్శి సంగీత ఐ కె పి సి సి గంగారెడ్డి గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామంలోని వివిధ శాఖల అధికారులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువకులు, మహిళలు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
గ్రామసభలో జలసిరి కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రజలందరూ బాధ్యతగా వ్యవహరించాలని, నీటి వనరుల సంరక్షణ, తాగునీటి పొదుపు, వర్షపు నీటి నిల్వ వంటి అంశాలను ప్రతి కుటుంబం ఆచరణలో పెట్టాలని అధికారులు పిలుపునిచ్చారు.

# కోటలపల్లిలో జలసిరిపై భారీ గ్రామసభ

**ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ ధ్యేయం**
**నీటి సంరక్షణలో ప్రజల భాగస్వామ్యమే విజయానికి కీలకం**
**గ్రామ ప్రజలకు జలసిరి కార్యక్రమంపై అధికారులు సమగ్ర అవగాహన**
**నీటి వనరుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి:**
**సర్పంచ్ ఆకుల శ్యాం కుమార్**



**కామారెడ్డి ప్రతినిధి, జూలై 29 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలంలోని కోటలపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న జలసిరి కార్యక్రమంపై బుధవారం విస్తృత స్థాయి గ్రామసభను నిర్వహించారు. గ్రామంలోని ప్రతి కుటుంబానికి సురక్షితమైన తాగునీరు అందించడం, నీటి వనరులను కాపాడుకోవడం, భవిష్యత్ అవసరాల కోసం నీటిని పొదుపుగా వినియోగించడం వంటి అంశాలపై గ్రామ ప్రజలకు అధికారులు, ప్రజాప్రతినిధులు విస్తృతంగా అవగాహన కల్పించారు.
గ్రామసభలో అధికారులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలను పూర్తిగా పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం జలసిరి కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. ప్రతి ఇంటికీ నాణ్యమైన, శుద్ధమైన తాగునీరు అందించడంతో పాటు గ్రామాల్లోని నీటి సరఫరా వ్యవస్థలను బలోపేతం చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.
గ్రామాల్లో ఉన్న చెరువులు, కుంటలు, బోర్‌వెల్లు, ఓవర్‌హెడ్ రిజర్వాయర్లు, నీటి ట్యాంకులు, పైప్‌లైన్ వ్యవస్థలను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చోట మరమ్మతులు, ఆధునికీకరణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ప్రతి కుటుంబానికి నిరంతరాయంగా తాగునీరు అందించడమే జలసిరి కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.
నీటి పొదుపు ప్రతి ఒక్కరి బాధ్యత
నీరు జీవనాధారమని, భవిష్యత్ తరాలకు నీటి కొరత రాకుండా ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అధికారులు తెలిపారు. ఇంటి వద్ద అవసరానికి మించి నీటిని వృథా చేయకుండా చూడాలని, చిన్న చిన్న నిర్లక్ష్యాల వల్ల కూడా నీటి వృథా జరుగుతుందని సూచించారు.
గ్రామంలోని తాగునీటి పైప్‌లైన్లలో లీకేజీలు, సమస్యలు గుర్తించిన వెంటనే గ్రామపంచాయతీ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. నీటి సంరక్షణలో ప్రభుత్వం ఒక్కటే కాకుండా ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో ముఖ్యమని వివరించారు.
వర్షపు నీటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి
వర్షపు నీటిని భూగర్భ జలాల పెంపునకు వినియోగించుకునేలా ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని అధికారులు సూచించారు. గ్రామంలోని చెరువులు, కుంటలు, ఇతర నీటి వనరులను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా నీటి నిల్వలను పెంచుకోవచ్చన్నారు.
నీటి వనరుల సంరక్షణ వల్ల భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయం, తాగునీటి అవసరాలకు మేలు జరుగుతుందని తెలిపారు. గ్రామ ప్రజలు నీటి వనరులను తమ సొంత ఆస్తిగా భావించి వాటి పరిరక్షణకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.
స్వచ్ఛమైన నీటితోనే ఆరోగ్యకరమైన జీవనం
స్వచ్ఛమైన తాగునీరు ప్రజల ఆరోగ్యానికి ఎంతో అవసరమని అధికారులు పేర్కొన్నారు. కలుషిత నీటి వినియోగం వల్ల అనేక వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని, అందువల్ల ప్రతి కుటుంబం పరిశుభ్రమైన నీటిని మాత్రమే వినియోగించాలని సూచించారు.
గ్రామంలో పరిశుభ్రత, నీటి సంరక్షణ, ఆరోగ్య పరిరక్షణ అంశాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ప్రజల సహకారంతోనే గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దవచ్చని అన్నారు.
ప్రజల సహకారంతో జలసిరి విజయవంతం
ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆకుల శ్యాం కుమార్ మాట్లాడుతూ జలసిరి కార్యక్రమం గ్రామ అభివృద్ధికి ఎంతో ఉపయోగకరమైన కార్యక్రమమని అన్నారు. గ్రామంలో నీటి వనరుల పరిరక్షణకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.
ప్రతి కుటుంబం నీటిని పొదుపుగా వినియోగిస్తూ, వర్షపు నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా గ్రామపంచాయతీ తరఫున అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, గ్రామపంచాయతీ కార్యదర్శి దేవలక్ష్మి, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువకులు, మహిళలు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
గ్రామసభ ముగింపులో జలసిరి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి కుటుంబం బాధ్యతగా వ్యవహరించాలని, నీటి సంరక్షణను ఒక ఉద్యమంగా కొనసాగించాలని అధికారులు పిలుపునిచ్చారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**దేవునిపల్లి ఎస్సై రంజిత్ సూచనలు,**




**జూలై 29 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండల దేవుని పల్లి పోలీస్ స్టేషన్ పాటు మండలంలోని పలు గ్రామాల్లో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని దేవుని పల్లి ఎస్ ఐ రంజిత్ కోరారు. నిరంతర వర్షాల కారణంగా వాగులు, వంకలు, చెరువులు పొంగిపొర్లుతున్న పరిస్థితులు ఉన్నందున ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించకుండా ప్రతి ఒక్కరూ భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఎస్సై రంజిత్ మాట్లాడుతూ వర్షాల సమయంలో ప్రమాదాలను నివారించేందుకు ప్రజలు అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. పాతవి, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్న వారు వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. విద్యుత్ స్తంభాలు, తెగిపోయిన విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్దకు వెళ్లరాదని, అలాంటి ప్రాంతాలను గమనించిన వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు, చెరువులు, కాలువలను ఎట్టి పరిస్థితుల్లోనూ దాటేందుకు ప్రయత్నించవద్దని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితులు మినహా ప్రజలు ఇళ్లలోనే ఉండటం మంచిదని, చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారి ఆరోగ్యంపై కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే తల్లిదండ్రులు తమ పిల్లలను చెరువుల గట్లు, వాగుల పరిసర ప్రాంతాలు, వరద నీరు ప్రవహిస్తున్న ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తగా పర్యవేక్షించాలని కోరారు. వర్షాల కారణంగా ఎవరైనా నదులు, వాగులు లేదా ఇతర ప్రాంతాల్లో చిక్కుకున్నా, ప్రమాదంలో ఉన్నట్లు గుర్తించినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా అత్యవసర సేవలకు సమాచారం అందించాలని తెలిపారు. మండల ప్రజలందరూ అప్రమత్తంగా వ్యవహరిస్తూ జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ, రెవెన్యూ అధికారులు జారీ చేసే సూచనలను పాటించాలని ఎస్సై రంజిత్ విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతోనే ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించడం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.

# సివిల్ సర్వెంట్లపై ఏసీబీ గురి


**హైదరాబాద్ :** తెలంగాణ అవినీతి నిరోధక శాఖ రాష్ట్రంలో ఇప్పటివరకు ఎన్నడూ లేని స్థాయిలో అక్రమార్కులైన అధికారులపై సమగ్ర దోపిడీ చిట్టా ను సిద్ధం చేసి విరుచుకుపడుతోంది. గత ప్రభుత్వాల హయాంలో లేదా సురక్షితమైన లొసుగులను వాడుకుని లంచాల ఆరోపణల నుంచి తప్పించుకున్నామని భావిస్తున్న అనేక శాఖల అధికారుల పాత ఫైళ్లను ఏసీబీ తిరిగి తోడుతోంది. ముఖ్యంగా రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, ఇంజనీరింగ్ , జీహెచ్ఎంసీ, ఆర్‌టీఏ, పోలీసు శాఖల్లో క్వాసి-జ్యుడీషియల్ , సివిల్ అధికారాలను అడ్డం పెట్టుకుని కోట్ల రూపాయలు గడించిన ఉన్నతాధికారులను టార్గెట్ చేస్తూ పక్కా ఆధారాలతో దాడులకు రంగం సిద్ధం చేసుకుంది. సాధారణంగా రాష్ట్ర ఏసీబీకి ఐఏఎస్ , ఐపీఎస్ వంటి అఖిల భారత సర్వీసు అధికారులపై దాడులు చేసే అధికారం ఉందా? అనే సాంకేతిక సందేహం కలగడం సహజం. చట్టపరంగా, నిరోధక చట్టం సెక్షన్ 17ఎ ప్రకారం, ఐఏఎస్,ఐపీఎస్ అధికారులపై విచారణ లేదా దాడులు నిర్వహించాలంటే ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరి. అయితే, రాష్ట్ర ప్రభుత్వం ఏసీబీకి సంపూర్ణ స్వేచ్ఛను ఇవ్వడంతో పాటు, ముఖ్య కార్యదర్శి స్థాయి నుండి అవసరమైన చట్టబద్ధ ఆమోదాలు ముందస్తుగానే లభిస్తుండటంతో ఏసీబీకి సాంకేతిక, న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోయాయి. దీనివల్ల ప్రాథమిక ఆధారాలు ఉన్న ఏ స్థాయి ఉన్నతాధికారి ఇంటిపైనైనా దాడి చేసేందుకు ఏసీబీకి సర్వహక్కులు లభించాయి. ఈ విడత ఏసీబీ వ్యూహం గతంలో కంటే చాలా భిన్నంగా, అత్యంత శాస్త్రీయంగా ఉంది. దాదాపు 65 మందికి పైగా ఉన్నతాధికారుల జాబితాను తయారు చేసిన ఏసీబీ, వారి ఆదాయానికి మించిన ఆస్తుల వివరాలను ఆరు నెలల పాటు నిఘా పెట్టి సేకరించింది. ఆస్తులను బినామీల పేరిట మార్చడం, రియల్ ఎస్టేట్ రంగాలు, విదేశీ ఖాతాల్లోకి మళ్లించడం వంటి సంక్లిష్టమైన నెట్‌వర్క్‌లను ఏసీబీ ఇంటెలిజెన్స్ ఛేదించింది. లంచం తీసుకుంటూ దొరికిపోయే "ట్రాప్" కేసులతో పాటు, ఆదాయానికి మించిన ఆస్తుల కేసులపైనే ప్రధానంగా దృష్టి



సారించడం వల్ల బ్యూరోక్రసీలోని కీలక స్థానాల్లో ఉన్నవారు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా రెవెన్యూ , ల్యాండ్ సర్వే విభాగాల్లోని క్వాసి-జ్యుడీషియల్ వివాదాలను పరిష్కరించే క్రమంలో అధికారులు వందల కోట్ల విలువైన వివాదాస్పద భూములను అక్రమంగా క్రమబద్ధీకరించిన ఆధారాలు ఏసీబీ చేతికి చిక్కాయి. పాత క్వాసి-జ్యుడీషియల్ ఆర్డర్లను, సివిల్ కాంట్రాక్టుల మంజూరు ఫైళ్లను తిరగదోడుతుండటంతో గతంలో కీలక పదవుల్లో పనిచేసి, ప్రస్తుతం లూప్‌లైన్ లేదా కీలక శాఖల్లో ఉన్న ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు కూడా ఈ ముప్పు పొంచి ఉంది. కేవలం క్షేత్రస్థాయి సిబ్బందిపైనే కాకుండా, అవినీతి మూలాలైన ఉన్నతాధికారుల వైపు ఏసీబీ దృష్టి మళ్లడం పరిపాలనా యంత్రాంగంలో పెద్ద ఎత్తున కలకలం రేపుతోంది. అంతేకాకుండా, ఏసీబీ డైరెక్టర్ జనరల్ చారు సిన్హా నేతృత్వంలో ఈ వ్యవస్థలోనే అంతర్గత ప్రక్షాళ వేగంగా జరుగుతోంది. దాడుల సమాచారం ముందుగానే లీక్ కాకుండా ఉండేందుకు అత్యంత రహస్య బృందాలను రంగంలోకి దించడం, సోదాల సమయాన్ని డిజిటల్ సాక్ష్యాలుగా రికార్డు చేయడం వంటి సంస్కరణలు తెచ్చారు. గడిచిన కొద్ది నెలల్లోనే 190కి పైగా కేసులు నమోదు చేసి 14 ఏళ్ల రికార్డును తిరగరాయడం, ప్రభుత్వంలో రాజకీయ సంకల్పం స్పష్టంగా ఉందనడానికి నిదర్శనంగా మారుతోంది. ఈ క్రాక్‌డౌన్ కేవలం అక్రమార్కులను పట్టుకోవడానికే పరిమితం కాకుండా, రాష్ట్ర పౌర సేవల వ్యవస్థలో ఒక స్పష్టమైన హెచ్చరికను పంపడానికి ఉపయోగపడుతుంది. ప్రభుత్వాలు మారినా, పాత అక్రమాలపై విచారణ తప్పదనే భావన అధికారుల్లో కలిగించడం ద్వారా పరిపాలనలో పారదర్శకత తేగలమని ప్రభుత్వం భావిస్తోంది. రాబోయే రోజుల్లో వెలువడే ఐఏఎస్, ఐపీఎస్‌ల అరెస్టులు లేదా దాడుల వార్తలు తెలంగాణ రాజకీయ, పాలనా వర్గాల్లో మరిన్ని ప్రకంపనలు సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది.

# హెచ్ఎండీఏ సరికొత్త మాస్టర్ ప్లాన్.. చిరు వ్యాపారుల కోసం వెండర్ జోన్లు

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో చౌరస్తాలు, రోడ్ల పక్కన ఉన్న చిన్న చిన్న ప్రభుత్వ స్థలాలు కబ్జా కాకుండా కాపాడేందుకు, వాటి ద్వారా ఆదాయం పొందేందుకు హెచ్ఎండీఏలోని హుమ్టా సరికొత్త ప్రణాళిక రూపొందించింది. అక్రమ ఆక్రమణలను అరికట్టడంతో పాటు ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు ఈ స్థలాల్లో వెండర్ జోన్లు ఏర్పాటు చేసి షాపులు నిర్మించాలని నిర్ణయించారు. మొదటి దశలో అమీర్ పేట జంక్షన్, సత్యం థియేటర్ ఎదురుగా ఉన్న స్థలాల్లో ఈ వెండర్ జోన్లను అభివృద్ధి చేయనున్నారు. ఇక్కడ షాపులను నిర్మించి చిరు వ్యాపారులకు అద్దెకు ఇవ్వడం ద్వారా ప్రభుత్వానికి శాశ్వత ఆదాయం సమకూరుతుందని అధికారులు భావిస్తున్నారు. హైదరాబాద్ నగరంలో ఆక్రమణల బారిన పడుతున్న చిన్నచిన్న ప్రభుత్వ స్థలాలను పరిరక్షించడంతో పాటు వాటి ద్వారా ప్రభుత్వానికి అదనపు ఆదాయం సమకూర్చే దిశగా హెచ్ఎండీఏ పరిధిలోని హుమ్టా కీలక నిర్ణయం తీసుకుంది. నగరంలోని ప్రధాన చౌరస్తాలు, రోడ్ల సమీపంలో నిరుపయోగంగా ఉన్న చిన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించి, వాటిని ఆధునిక వెండర్ జోన్ల రూపంలో అభివృద్ధి చేయాలని భావిస్తోంది. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధుల్లోని పలు ప్రాంతాలలో ఈ సరికొత్త ప్రణాళికను అమలు చేయడానికి అధికారులు పకడ్బందీ సన్నాహాలు చేస్తున్నారు. నగరంలో చాలా చోట్ల ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలు, ఫుట్‌పాత్‌లను కొందరు ఆక్రమించుకుని ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. దీనివల్ల నిత్యం తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతుండగా.. ప్రభుత్వానికి చెందిన విలువైన ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు హుమ్టా అధికారులు చక్కని ప్రణాళిక సిద్ధం చేశారు. ఆయా స్థలాల్లో చిన్నచిన్న శాశ్వత షాపులు నిర్మించి వాటిని రోడ్డు పక్కన వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారులకు అద్దెకు కేటాయించనున్నారు. దీనివల్ల ఆ ప్రాంతంలో ట్రాఫిక్ ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు ప్రభుత్వ భూములు కబ్జాదారుల నుంచి సురక్షితంగా




ఉంటాయి. అంతేకాకుండా చిరు వ్యాపారులకు శాశ్వత ఉపాధి లభించి వారి జీవనోపాధి మెరుగుపడుతుంది. ఈ ప్రత్యేక ప్రాజెక్ట్‌లో భాగంగా మొదటి దశలో నగరంలోని అత్యంత రద్దీ ప్రాంతాలను అధికారులు గుర్తించారు. ముఖ్యంగా అమీర్ పేట జంక్షన్, సత్యం థియేటర్ ఎదురుగా ఉన్న ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. ప్రస్తుతం అక్కడ కొందరు ఎలాంటి అనుమతులు లేకుండా వాహనాల పార్కింగ్, చిన్న డబ్బాలు, తోపుడు బండ్ల వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. దీనివల్ల నిత్యం ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో తొలి విడతగా అమీర్ పేట ప్రాంతంలోనే అధికారికంగా వెండర్ జోన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇక్కడ అన్ని రకాల మౌలిక వసతులతో షాపులను నిర్మించి చిరు వ్యాపారులకు కేటాయించడం ద్వారా ప్రభుత్వానికి క్రమం తప్పకుండా అద్దెల రూపంలో ఆదాయం సమకూరుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. మొదటి దశ ప్రయోగం విజయవంతమైన తర్వాత నగరంలోని జీహెచ్ఎంసీ, ఎంఎంసీ, సీఎంసీ పరిధుల్లో ఉన్న మిగతా ప్రధాన చౌరస్తాలు, రోడ్ల పక్కన ఉన్న ఖాళీ స్థలాలను కూడా ఇదే పద్ధతిలో అభివృద్ధి చేయాలని హుమ్టా ప్రణాళిక రూపొందించింది. స్థానిక ట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ అధికారుల సహకారంతో ఈ సర్వేను వేగవంతం చేస్తున్నారు. అనధికార ఆక్రమణలను తొలగించి పారదర్శకమైన విధానంలో అర్హులైన చిరు వ్యాపారులకే ఈ షాపులను కేటాయించనున్నారు. దీనిద్వారా ప్రభుత్వ స్థలాలకు శాశ్వత రక్షణ లభించడంతో పాటు ప్రభుత్వ ఖజానాకు నగర ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అదనపు ఆదాయం సమకూరుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## నిలిచిపోయిన ఆర్థిక సంఘం నిధులు

**వరంగల్ :** లంగాణ రాష్ట్రంలో గ్రామీణ స్థానిక సంస్థలకు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు వివిధ కారణాల వల్ల నిలిచిపోయాయి. జిల్లా, మండల పరిషత్‌లకు సకాలంలో ఎన్నికలు జరగకపోవడం వలన 15వ ఆర్థిక సంఘం నిధులు ఆగిపోయాయి. నిబంధనల ప్రకారం ఎన్నికైన ప్రజాప్రతినిధుల పాలకవర్గాలు ఉంటేనే ఫైనాన్స్ కమిషన్ నుంచి గ్రామీణ స్థానిక సంస్థలకు నేరుగా నిధులు వస్తాయి.తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ స్థానిక సంస్థలకు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు వివిధ కారణాల వల్ల నిలిచిపోయాయి. జిల్లా, మండల పరిషత్‌లకు సకాలంలో ఎన్నికలు జరగకపోవడం వలన 15వ ఆర్థిక సంఘం నిధులు ఆగిపోయాయి. నిబంధనల ప్రకారం ఎన్నికైన ప్రజాప్రతినిధుల పాలకవర్గాలు ఉంటేనే ఫైనాన్స్ కమిషన్ నుంచి గ్రామీణ స్థానిక సంస్థలకు నేరుగా నిధులు వస్తాయి. రాష్ట్రంలోని జిల్లా, మండల పరిషత్‌ల గడువు 2024 జూన్‌తోనే ముగిసింది. దీనివల్ల 2024-25 అలాగే 2025-26 సంవత్సరాలకు సంబంధించి వీటికి రావాల్సిన రూ. 448.65 కోట్ల నిధులు ఆగిపోయాయి. ఎన్నికలు జరగని గ్రామ పంచాయతీలకు కూడా రావాల్సిన నిధులు నిలిచిపోయాయి. రాష్ట్రంలోని గ్రామీణ స్థానిక సంస్థలకు 15వ ఆర్థిక సంఘం సిఫారసు చేసిన నిధుల్లో మొత్తంగా రూ.1,090.55 కోట్లు విడుదల కాకుండా పోయాయి. ప్రస్తుతం 16వ ఆర్థిక సంఘం ఉనికిలోకి రావడంతో గత ఆర్థిక సంఘం సిఫారసు చేసిన నిధులు క్యారీ ఫార్వర్డ్ కాలేదు. దీంతో జిల్లా, మండల పరిషత్‌లతో పాటు ఎన్నికలు జరగని గ్రామ పంచాయతీలకు నిధులు అందలేదు.రాష్ట్రంలో గ్రామ పంచాయతీ పాలకవర్గాల గడువు 2024 ఫిబ్రవరిలోనే ముగియగా 2025 డిసెంబర్ వరకు ఎన్నికలు నిర్వహించలేదు. దీంతో 2024-25 అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరాల్లో పంచాయతీలకు ఆర్థిక సంఘం నిధులు అందలేదు. అయితే గతేడాది డిసెంబర్‌లో పంచాయతీ ఎన్నికలు పూర్తి కాగానే పాత బకాయిలు విడుదల చేయాలని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క కేంద్రానికి పలుమార్లు లేఖలు రాశారు. అలాగే నేరుగా ఢిల్లీకి వెళ్లి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రితో సమావేశమై పరిస్థితిని వివరించారు. ఆ తర్వాత కొంతవరకు నిధులు విడుదలయ్యాయి. 15వ ఫైనాన్స్ కమిషన్ గడువులోగా సిఫారసుల మేరకు అందాల్సిన నిధులు వచ్చాయి. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి 16వ ఫైనాన్స్ కమిషన్ గడువు మొదలైంది. దీంతో పాత కమిషన్ బకాయిలు కొత్త కమిషన్ హయాంలో క్యారీ ఫార్వర్డ్ ఆప్షన్ లేకపోవడంతో నిధులు మురిగిపోయినట్లయింది. నష్టపోయిన నిధులను తిరిగి తెప్పించుకునేందుకు రాష్ట్ర మంత్రి సీతక్క ప్రత్యేక ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉన్నారు. ఎలాంటి నిబంధనలు అలాగే లీగల్ చిక్కుల్లేనంత వరకు నిధులొస్తాయనే ధీమా అధికార వర్గాల్లో వ్యక్తమవుతున్నది.కేంద్ర ఆర్థిక సంఘం నిబంధనల ప్రకారం రాష్ట్రం నుంచి నిధుల విడుదలకు ప్రతిపాదనలు వచ్చే సమయానికి ఆయా గ్రామీణ స్థానిక సంస్థలకు అప్పటికే విడుదలైన నిధులన్నీ పూర్తిగా వినియోగమై ఉండాలి. గత ఆర్థిక సంవత్సరంలో రిలీజైన నిధులను సక్రమంగా ఖర్చు చేసినట్లు యుటిలైజేషన్ సర్టిఫికెట్లను కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖకు సమర్పించాలి. రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు ఆలస్యంగా ఎన్నికలు జరగడంతో అప్పటివరకు రెడీ అయిన యుటిలైజేషన్ సర్టిఫికెట్లను సమర్పించడంతో పాత బకాయిలు అందాయి. అందిన నిధులను పూర్తిస్థాయిలో ఖర్చు పెట్టి యుటిలైజేషన్ సర్టిఫికెట్లు సమర్పించనందున మరికొన్ని పంచాయతీలకు రావాల్సిన నిధులు పూర్తిగా రాలేదు. జిల్లా అలాగే మండల పరిషత్‌లు ఉనికిలోనే లేకపోవడంతో వాటికి రావాల్సిన రూ. 448.65 కోట్లు కూడా విడుదల కావడం పూర్తిగా అనుమానంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం సమర్పించే ప్రతిపాదనలు అలాగే వినియోగ ధృవీకరణ పత్రాల ఆధారంగానే కేంద్రం నుంచి తదుపరి ఆర్థిక సహాయం ఆధారపడి ఉంటుంది.అధికారిక లెక్కల ప్రకారం జిల్లా పరిషత్‌లకు సంబంధించి 2024-25 సంవత్సరంలో రూ. 75.70 కోట్ల కేటాయింపు జరగగా విడుదల సున్నా, బకాయి రూ. 75.70 కోట్లుగా ఉంది.

## అయ్యప్ప గురుస్వాములకు ఘన సన్మానం



**బీర్కూర్, జూలై 29 (ప్రజాజ్యోతి):** గురు పౌర్ణమి సందర్భంగా బీర్కూర్ మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయంలో అయ్యప్ప గురుస్వాములకు భక్తులు ఘనంగా సన్మానం నిర్వహించారు. శబరిమల అయ్యప్ప స్వామిని 25 సార్లు దర్శించుకుని భక్తులకు మార్గదర్శకులుగా సేవలందిస్తున్న గురుస్వాములు గుడికొండ లింగం, కొర్రి సుధాకర్ యాదవ్, గుడికొండ సుభాష్లను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పండితులు మాట్లాడుతూ గురు పౌర్ణమి రోజున గురువులను పూజించడం విశేష పుణ్యఫలాన్ని, ఆధ్యాత్మిక శ్రేయస్సును కలిగిస్తుందని తెలిపారు. 25 ఏళ్లుగా శబరిమల యాత్ర కొనసాగిస్తున్న గురుస్వాములకు కృతజ్ఞతగా ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అయ్యప్ప భక్తులు పేర్కొన్నారు.

## ఇల్లు శిథిలావస్థకు భయం ఆందోళన

భారీ వర్షానికి ఇల్లు జలమయం

మద్నూర్ తడి హిప్పర్గాలో గీతాబాయి ఇంట్లోకి మోకాల్లోతు నీరు




**బిచ్కుంద 29 జులై (ప్రజాజ్యోతి )** మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మద్నూర్ మండల తడి హిప్పర్గా గ్రామంలోని గీతాబాయి - గంగారం రాచూరే ఇంటిలోకి మోకాల్లోతు నీరు చేరింది. పాత ఇల్లు కావడంతో పాటు లోతట్టు ప్రాంతంలో ఉండటం వల్ల ఇంట్లోకి నీరు చేరిందని బాధితులు తెలిపారు. వర్షపు నీటితో ఇంటిలోని వస్తువులన్నీ తడిసి ముద్దయ్యాయని గీతాబాయి వాపోయారు. ఇల్లు ఇప్పటికే శిథిలావస్థకు చేరిందని, ఎప్పుడు కూలిపోతుందో అనే భయంతో జీవిస్తున్నామని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇంటి పథకం కింద తమకు ఇల్లు మంజూరు చేయాలని జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావును, సంబంధిత అధికారులను బాధిత కుటుంబం కోరింది.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**కామారెడ్డి ప్రతినిధి జూలై 29 ప్రజా జ్యోతి** వర్షాలు భారీగా కురుస్తున్న సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై మురళి మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచనల మేరకు రాగల మూడు రోజులలో అతి బారి వర్షాలు కురుస్తున్నందున పాత శిధిలావస్థలో ఉన్న ఇళ్ల నుండి దూరంగా ఉండాలని భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసర పరిస్థితులు ఏర్పడితే ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలి. విద్యుత్ తీగలు స్తంభాలు లేదా ట్రాన్స్ఫర్ ల సమీపంలోకి వెళ్ళవద్దు పొంగి పొర్లుతున్న వాగులు చెరువులు కుంటలు దాటడానికి ప్రయత్నించవద్దు, అవసరమైతే తప్ప బయటకు రావద్దు ప్రమాదకరమైన మార్గాలను నివారించాలి. చిన్నపిల్లలు వృద్ధుల ఆరోగ్య విషయంలో వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి. ఆరోగ్యం పట్ల పూర్తిగా అప్రమత్తంగా జాగ్రత్తలు తీసుకోవాలి. అని మండల ప్రజలకు పలు సూచనలు చేయడం జరిగింది.

## కోమటిపల్లి ఆటవీ ప్రాంతంలో భారీ సుడిగాలులు.. నేలకొరిగిన చెట్లు

**ములుగు :** ములుగు జిల్లా మంగపేట మండలం కోమటిపల్లి అటవీ ప్రాంతంలో భారీ పెద్ద సుడిగాలులు విధ్వంస సృష్టించాయి. వర్షంతో సహా టోర్నడో తరహాలో సుడిగాలులు కలవరం లేపాయి. ఫలితంగా అటవీ ప్రాంతం తో పాటు రోడ్డుపైనా విరిగి పలు చెట్లు పడిపోయాయి. రెండేళ్ల క్రితం మేడారం అడవుల్లో వచ్చిన సుడిగాలుల తరహాలోనే వచ్చిన సుడిగాలులతో అటవీ ప్రాంతంలో పెద్ద మొత్తంలో చెట్లు కూలిపోయాయి. వర్షం తో పాటు రాత్రి కావడంతో ఎన్ని చెట్లు విరిగి పడ్డాయో ఇప్పుడు చెప్పలేమని అటవీ శాఖ అధికారులు అంటున్నారు. పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాత వివరాలు వెల్లడిస్తామన్నారు.

## గండిపేట్ సమీపంలో రోడ్డు ప్రమాదం: ఇద్దరు మృతి

**రంగారెడ్డి :** గండీపేట సమీపంలోని కొల్లూరు నియోపోలిస్ 1 ఏ ఎగ్జిట్ వద్ద నిలిపి ఉంచిన లారీని కారు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు డ్రైవర్ సురేందర్ (19), విద్యార్థిని ప్రణీతి రెడ్డి అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు బొమ్మలరామారం మండలానికి చెందిన వారిగా గుర్తించారు. ప్రణీతి రెడ్డి ఏస్ కళాశాల (ఎల్.బి. నగర్)లో ఇంజనీరింగ్ తృతీయ సంవత్సరం చదువుతోంది. పోలీసులు సమాచారం అందుకుని సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను వెలికితీసారు. గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అన్నదాతకు తీపి కబురు..
# సీడ్ మేళా ద్వారా విత్తనాలు

**హైదరాబాద్ :** ఎల్‌నినో ప్రభావం, వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటలు సాగుచేస్తున్న రైతులకు అండగా నిలిచేందుకు తెలంగాణ ప్రభుత్వం సీడ్ మేళాలు ప్రారంభించింది. సోమవారం నుంచి మూడు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా 32 జిల్లాల్లోని 2,604 రైతు వేదికల్లో రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించడంతో పాటు శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల ద్వారా ఆరుతడి పంటల సాగుపై ప్రత్యేక అవగాహన కల్పిస్తున్నారు. ఈ మేళాలను రైతులు సద్వినియోగం చేసుకొని నష్టాల నుంచి బయటపడాలని వ్యవసాయశాఖ అధికారులు సూచిస్తున్నారు. ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో సరిగ్గా వర్షాలు కురవటం లేదు. ఈ నేపథ్యంలో అన్నదాతలను రక్షించేందుకు, ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచేందుకు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సీడ్ మేళాలు నిర్వహిస్తోంది. సోమవారం ప్రారంభమైన ఈ ప్రత్యేక విత్తన మేళా ఈనెల 29 వరకు కొనసాగనుంది. రాష్ట్రంలోని 32 జిల్లాల పరిధిలోని మొత్తం 2,604 రైతు వేదికల్లో ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు.రైతుల సౌకర్యార్థం ప్రతి రైతు వేదికలో 4 నుంచి 5 ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు. ఈ కౌంటర్లలో కందులు, పెసలు, మినుములు, మక్కజొన్న, జొన్న, కూరగాయలతో పాటు వివిధ ఆరుతడి పంటలకు సంబంధించిన నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచినట్లు వ్యవసాయాధికారులు వెల్లడించారు. కేవలం విత్తనాల పంపిణీయే కాకుండా.. విత్తన మేళాలో పాల్గొంటున్న వివిధ పరిశోధనా సంస్థల నిపుణులు, శాస్త్రవేత్తలు రైతులకు మార్గదర్శనం చేస్తున్నారు. ప్రొఫెసర్



జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ, కొండా లక్ష్మణ్ హార్టికల్చర్ యూనివర్సిటీ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ సీడ్స్ రీసెర్చ్, కృషి విజ్ఞాన కేంద్రాల నిపుణులు స్థానికంగా అందుబాటులో ఉండి పంటల ఎంపిక, సాగు పద్ధతులపై సలహాలు ఇస్తున్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రైతులు సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా.. పరిస్థితులకు తగినట్లుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని రాష్ట్ర అగ్రికల్చర్ సెక్రటరీ కె. సురేంద్ర మోహన్ సూచించారు. పాడి రైతులు పశుగ్రాసం కొరత రాకుండా మేత జొన్నను సాగు చేసుకోవాలని, నగర శివారు ప్రాంతాల రైతులు కూరగాయల సాగుపై దృష్టి సారించాలని కోరారు. తద్వారా తక్కువ కాలంలోనే మెరుగైన ఆదాయం పొందవచ్చునని అన్నారు. స్థానిక భౌగోళిక పరిస్థితులు, నేల స్వభావం, నీటి లభ్యత ఆధారంగా ఏఏ పంటలు సాగు చేయాలో శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనల మేరకు ఎంపిక చేసుకోవాలన్నారు. నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసి, శాస్త్రీయ సాగు విధానాలు అవలంబించడం ద్వారా పెట్టుబడి నష్టాలను పూర్తిగా నివారించవచ్చునని ఆయన స్పష్టం చేశారు.

# నల్గొండ కాంగ్రెస్‌లో చిచ్చు

**నల్గొండ :** ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ రాజకీయాల్లో విభేదాలు మళ్లీ బహిర్గతం అయ్యాయి. కోమటిరెడ్డి బ్రదర్స్‌పై ఎమ్మెల్యే మందుల సామేల్ తీవ్ర విమర్శలు గుప్పించారు. తనకు సమాచారం ఇవ్వకుండా తన నియోజకవర్గంలోకి వచ్చారని.. ప్రోటోకాల్ ఉల్లంఘించారని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రోడ్డు మంజూరు కోసం మంత్రి కోమటిరెడ్డి తిప్పించుకున్నారని.. రాజ్‌గోపాల్ రెడ్డి పార్టీ మారి తిరిగి కాంగ్రెస్‌లోకి వచ్చారని మండిపడ్డారు. తప్పుడు వ్యక్తిని గెలిపించానని రాజగోపాల్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు.కోమటిరెడ్డి సోదరులపై తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ చేసిన వ్యాఖ్యలతో.. కాంగ్రెస్ పార్టీలో ఉన్న అంతర్గత విబేధాలు ఒక్కసారిగా బయటపడ్డాయి. తన తుంగతుర్తి నియోజ కవర్గంపై కోమటిరెడ్డి బ్రదర్స్ పెత్తనం ఏంటని మందుల సామేల్ నిలదీశారు. దీంతో ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీలో కల్లోలం బయటికి వచ్చింది. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితోపాటు.. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిపై సొంత పార్టీ ఎమ్మెల్యే మందుల సామేల్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించడం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తనకు సమాచారం ఇవ్వకుండా తన నియోజకవర్గంలో పర్యటించడం ప్రోటోకాల్‌కు విరుద్ధమని ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.నల్గొండ జిల్లా మీ రాజ్యం అనుకుంటున్నారా అంటూ ప్రశ్నించిన మందుల సామేల్.. తుంగతుర్తి, నకిరేకల్ నియోజకవర్గాల గురించి వ్యాఖ్యలు చేసే ముందు మునుగోడు అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి హితవు పలికారు. తాము ప్రజల ఆశీర్వాదంతో భారీ మెజారిటీతో గెలిచామని.. ఎవరి దయాదాక్షిణ్యాలతో ఈ పదవిలోకి రాలేదని స్పష్టం చేశారు. తన నియోజకవర్గ వ్యవహారాల్లో జోక్యం చేసుకోవద్దని తీవ్ర హెచ్చరికలు చేసిన మందుల సామేల్.. కాంగ్రెస్ పార్టీ కోసం లంబాడా సామాజిక వర్గం చేసిన సేవలను గుర్తించి వారికి మంత్రి పదవి ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. తన హక్కులను కాలరాస్తే పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేస్తానని కూడా



హెచ్చరించారు. 2 కిలోమీటర్ల రోడ్డు కోసం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చుట్టూ వందసార్లు తిరిగానని మందుల సామేల్ పేర్కొన్నారు. మంత్రిగా ఆయన ఏం చేశారని ప్రశ్నించారు. రాజగోపాల్‌రెడ్డికి తుంగతుర్తి నియోజకవర్గం గురించి ఎందుకని నిలదీశారు. తన నియోజకవర్గం జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదని.. ఒకవేళ ప్రొటోకాల్ ఉల్లంఘించి.. తనకు సమాచారం లేకుండా తన నియోజకవర్గంలో అడుగుపెట్టే అధికారం ఎవరు ఇచ్చారని హెచ్చరించారు. మందుల సామేల్ తుంగతుర్తిలోనే ఉంటాడు ఖబడ్దార్ అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వ్యక్తిగతంగా తనకు మందుల సామేల్‌తో ఎలాంటి విభేదాలు లేవని చెప్పారు. ఈ సందర్భంగా తుంగతుర్తి కాంగ్రెస్ కార్యకర్తలకు క్షమాపణలు చెబుతున్నానని పేర్కొన్నారు. అదే సమయంలో మందుల సామేల్‌కు కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యే టికెట్ ఇప్పించడంలో తానే కీలక పాత్ర పోషించానని తెలిపారు. ఆయనకు టికెట్ ఇవ్వడానికి ముందు తన ఇంటికి మందుల సామేల్ 100 సార్లు వచ్చాడని రాజ్‌గోపాల్ రెడ్డి తెలిపారు. పోటీలో చాలా మంది ఉన్నా మాట ఇచ్చినందుకు మందుల సామేల్‌కు టికెట్ ఇప్పించి, గెలిపించానని పేర్కొన్నారు.ఎన్నికల్లో మందుల సామేల్ గెలుపు కోసం ప్రచారం కూడా చేశానని గుర్తుచేశారు. కానీ ఇప్పుడు మాత్రం ఒక తప్పుడు వ్యక్తిని గెలిపించానని బాధపడుతున్నానని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కాపాడటం తన బాధ్యత అని పేర్కొన్న రాజగోపాల్‌రెడ్డి.. పార్టీని బలోపేతం చేయడమే తన లక్ష్యమని తేల్చి చెప్పారు.

# పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పిస్తే..
# నెలకు 25 కిలోల బియ్యం, రైస్ కుక్కర్, సైకిల్..!

**నల్గొండ :** ప్రభుత్వ పాఠశాలను కాపాడేందుకు గ్రామపంచాయతీ వినూత్న నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ బడిలో పిల్లలను చేర్పించే కుటుంబాలకు నెలకు 25 కిలోల అదనపు బియ్యం, ఒక రైస్ కుక్కర్, ఐదో తరగతి పూర్తయ్యాక సైకిల్ అందించనున్నట్లు ప్రకటించింది. అదనంగా స్కూల్ బ్యాగ్, నోట్‌బుక్స్, విద్యా సామగ్రి ఉచితంగా ఇవ్వనున్నారు. సర్పంచ్ నేతృత్వంలోని ఈ పథకం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమై సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు సూర్యాపేట జిల్లా నాగులపహాడ్ గ్రామపంచాయతీ వినూత్న నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ బడిలో పిల్లలను చేర్పించిన ప్రతి కుటుంబానికి నెలకు 25 కిలోల అదనపు బియ్యం, ఒక రైస్ కుక్కర్, ఐదో తరగతి పూర్తిచేసిన విద్యార్థికి కొత్త సైకిల్ అందజేయనున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయం ప్రస్తుతం సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించేందుకు ఎక్కువగా మొగ్గుచూపడంతో ప్రభుత్వ పాఠశాల్లో అడ్మిషన్లు భారీగా తగ్గిపోయాయి.పరిస్థితి ఇలాగే కొనసాగితే పాఠశాల మూతపడే ప్రమాదం ఉందని.. గుర్తించిన నాగులపహాడ్ గ్రామపంచాయతీ, ప్రభుత్వ బడిని బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ ప్రత్యేక ప్రోత్సాహకాలను ప్రకటించింది. నాగులపహాడ్ సర్పంచ్ నిరంజన్ రెడ్డి నేతృత్వంలోని గ్రామపంచాయతీ, విద్యార్థులకు విద్యతో పాటు కుటుంబాలకు కూడా ఆర్థికంగా కొంత ఊరటనిచ్చేలా ఈ పథకాన్ని రూపొందించింది. బియ్యం, రైస్ కుక్కర్, సైకిల్‌తో పాటు ప్రతి విద్యార్థికి ఉచితంగా స్కూల్ బ్యాగ్, నోట్‌బుక్స్, ఇతర విద్యా సామగ్రిని కూడా అందించనున్నట్లు వెల్లడించింది.ఈ నిర్ణయానికి ఉపసర్పంచ్ రాయి రమేష్‌తో పాటు వార్డు సభ్యులందరూ ఏకగ్రీవంగా మద్దతు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని.. గ్రామంలోని ప్రతి చిన్నారి నాణ్యమైన విద్యను ప్రభుత్వ బడిలోనే అభ్యసించాలని కోరారు. "మన ఊరి బడిని మనమే బతికించుకుందాం" అనే సందేశంతో గ్రామపంచాయతీ చేపట్టిన ఈ కార్యక్రమం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ప్రభుత్వ విద్యను ప్రోత్సహించేందుకు తీసుకున్న ఈ వినూత్న చర్యపై పలువురు ప్రశంసలు కురిపిస్తుండగా.. ఇతర గ్రామాలు కూడా ఇలాంటి కార్యక్రమాలను అమలు చేయాలని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.ఇటీవలి కాలంలో ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్న విద్యార్థుల సంఖ్య పెరుగుతుండటం గమనార్హం. ప్రైవేటు స్కూళ్లను వదిలేసి.. ప్రభుత్వ స్కూళ్ల వైపు అడుగులు వేస్తున్నారు. గవర్నమెంట్ స్కూళ్లపై తల్లిదండ్రులకు ఉన్న అభిప్రాయాలు కూడా మారడంతో తమ పిల్లలను అందులోనే చేర్పిస్తున్నారు. కొన్ని స్కూళ్లలో అడ్మిషన్లు కూడా ఫుల్ కావడం విశేషం.

## ఐదేళ్లలో 100 శాతం పెరిగిన బిలీయనర్లు

**న్యూఢిల్లీ :** భారతదేశంలోని అత్యంత సంపన్నుల క్లబ్ ఇప్పుడు మరింత రద్దీగా మారింది. పార్లమెంటులో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పంచుకున్న డేటా ప్రకారం, అసెస్మెంట్ ఇయర్ 2025-26లో రూ.100 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ వార్షిక ఆదాయాన్ని నివేదించిన వ్యక్తుల సంఖ్య 576కి పెరిగింది. ఒజ 2024-25లో ఇదే సంఖ్య 415గా ఉంది. దేశంలో బిలియనీర్ల సంఖ్యలో పెరుగుదలను ప్రభుత్వం గమనించిందా అనే ప్రశ్నకు సమాధానంగా, ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఒక లిఖితపూర్వక సమాధానంలో ఈ గణాంకాలను అందించారు.కొన్నేళ్లుగా భారతదేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందింది. స్టాక్ మార్కెట్ అనూహ్యంగా పుంజుకోవడం, స్టార్టప్‌ల విస్తరణ, కొత్త కర్మాగారాలు, పరిశ్రమలలో పెట్టుబడులు, డిజిటల్ వ్యాపారాల విస్తరణ, పెరుగుతున్న కార్పొరేట్ లాభాల ప్రభావం ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తోంది. దీనికి అత్యంత స్పష్టమైన నిదర్శనం పార్లమెంటులో ప్రభుత్వం ఇటీవల గణాంకాలను సమర్పించింది.ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకారం, 2025-26 అసెస్మెంట్ సంవత్సరంలో 576 మంది వ్యక్తులు తమ ఆదాయపు పన్ను రిటర్న్‌లలో రూ.100 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ వార్షిక స్థూల ఆదాయాన్ని ప్రకటించారు. ఐదు సంవత్సరాల క్రితం 2021-22లో ఈ సంఖ్య కేవలం 142 మాత్రమే. అంటే ఐదేళ్లలో రూ.100 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ సంపాదించే వ్యక్తుల సంఖ్య దాదాపు నాలుగు రెట్లు పెరిగింది. ఐటీఆర్‌లలో రూ.100 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ వార్షిక స్థూల ఆదాయాన్ని ప్రకటించిన వ్యక్తులను మాత్రమే ప్రభుత్వం లెక్కించింది.

రూ.100 కోట్లకుపైబడిన ఆదాయం ఉన్నవారు
2021-22 ఆర్థిక సంవత్సరంలో 142 మంది
2022-23లో 205 మంది
2023-24లో 395 మంది
2024-25లో 415 మంది
2025-26లో 576 మంది


ఇది కేవలం ఒక సంఖ్య మాత్రమే కాదు, భారతదేశంలో వేగంగా జరుగుతున్న సంపద సృష్టికి ఇది ఒక సంకేతం. అలాగే ఇది ఆదాయపు పన్ను పరిధిని కూడా బలోపేతం చేస్తుంది.పార్లమెంటులోని ప్రశ్న 'బిలియనీర్ల'ను ప్రస్తావించినప్పటికీ, బిలియనీర్‌కు తమ వద్ద అధికారిక నిర్వచనం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. దానికి బదులుగా, దేశంలోని అత్యధిక ఆదాయం సంపాదించేవారికి ప్రత్యామ్నాయంగా, రూ. 100 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ వార్షిక ఆదాయాన్ని నివేదించే పన్ను చెల్లింపుదారుల ఆదాయపు పన్ను రిటర్న్ డేటాపై ఇది ఆధారపడింది.100 కోట్ల క్లబ్ ఆవిర్భావం ప్రభుత్వానికి ఒక సానుకూల సంకేతంగా కూడా కనిపిస్తోంది. ఎక్కువ ఆదాయ ప్రకటనలు రావడం వల్ల ప్రత్యక్ష పన్ను వసూళ్లు పెరిగే అవకాశం ఉంది. దీనివల్ల మౌలిక సదుపాయాలు, సామాజిక కార్యక్రమాలు, మూలధన వ్యయాల కోసం ప్రభుత్వానికి మరిన్ని వనరులు సమకూరుతాయి.

## పాపం... సీఎస్...
## గెస్ట్ హౌస్, బంధువుల ఇళ్లలో మకాం...

**హైదరాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వంలో అత్యున్నత అధికార పదవి అయిన చీఫ్ సెక్రటరీ హోదా ఎంతో గౌరవప్రదమైనది మరియు కీలకమైనది. వివిధ ప్రభుత్వ విభాగాలన్నింటికీ అధిపతిగా వ్యవహరించే సీఎస్, ముఖ్యమంత్రి అందుబాటులో లేనప్పుడు కీలక నిర్ణయాలు తీసుకునే బాధ్యతను నిర్వహిస్తారు. అయితే, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సంజయ్ జాజుకు ప్రస్తుతం అధికారిక నివాసం అందుబాటులో లేకపోవడం సచివాలయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. సుదీర్ఘకాలం కేంద్ర సర్వీసుల్లో సేవలందించిన ఆయనకు హైదరాబాద్ నగరంలో సొంతిల్లు లేదు. దీంతో ఈ నెల 1వ తేదీన సీఎస్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఆయనకు నివాస ఇబ్బందులు తప్పడం లేదు. మొదట్లో బంధువుల ఇళ్లలో తలదాచుకున్న ఆయన, ప్రస్తుతం లోక్‌భవన్ సమీపంలోని దిల్‌ఖుషా గెస్ట్ హౌజ్‌కు మారువలసి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వానికి అన్ని తానై వ్యవహరించే ముఖ్య కార్యదర్శికి సరైన వసతి కరువవడం, తాత్కాలిక గెస్ట్ హౌజ్‌లలో కాలం వెళ్లదీయాల్సి రావడం పరిపాలనా వర్గాలను విస్మయానికి గురిచేస్తోంది.ప్రభుత్వం అధికారికంగా చీఫ్ సెక్రటరీ కోసం హైదరాబాద్‌లోని కుందన్‌బాగ్‌లో ఒక విశాలమైన బంగళాను నిర్మించి కేటాయించింది. రాష్ట్రం ఏర్పడిన తొలి రోజుల్లో రాజీవ్‌శర్మ, ఆ తర్వాత ఎస్‌కే జోషి వంటి సీనియర్ అధికారులు ఈ అధికారిక నివాసంలోనే తమ కుటుంబాలతో కలిసి నివసించారు. అయితే ఆ తర్వాత వచ్చిన సోమేశ్ కుమార్ అత్తాపూర్‌లోని తన సొంతింట్లో ఉండగా, శాంతికుమారి ప్రశాసన్ నగర్‌లోని స్వగృహంలో ఉన్నారు. ఆ తరువాత బాధ్యతలు నిర్వర్తించిన రామకృష్ణారావు కూడా ఈ బంగళాను ఉపయోగించలేదు. ఇలా దాదాపు ఐదారేండ్లుగా ఈ అధికారిక క్వార్టర్ ఖాళీగా ఉండటంతో, దాన్ని ప్రస్తుత నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తన క్యాంప్ ఆఫీసు అవసరాల కోసం వాడుకుంటున్నారు. ప్రస్తుతం ఆ బంగళాలో మంత్రికి సంబంధించిన మినిస్టీరియల్ సిబ్బంది ఉంటున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మంత్రులందరికీ ప్రత్యేకంగా క్వార్టర్లు కేటాయించినప్పటికీ, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వాటిని తీసుకోకుండా సొంతింట్లో ఉంటున్నారు.మంత్రులకు ప్రభుత్వం నివాస వసతులు కల్పించినప్పటికీ, కేటాయించిన క్వార్టర్లలో కాకుండా ఇతర అధికారిక భవనాలను తమ అవసరాలకు వాడుకోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కుందన్‌బాగ్‌లోని సీఎస్ బంగళా గత ఐదేళ్లుగా ఖాళీగా ఉండటంతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దానిని ఆక్రమించుకున్నట్లుగా పరిస్థితి తయారైంది. ప్రస్తుతం సంజయ్ జాజుకు నగరంలో సొంత ఇల్లు లేదని, ఆయన బంధువుల ఇళ్లు, గెస్ట్ హౌస్‌ల చుట్టూ తిరగాల్సి వస్తోందని తెలిసినప్పటికీ మంత్రి ఆ భవనాన్ని ఖాళీ చేయకపోవడం గమనార్హం. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వంటి అత్యున్నత స్థాయి అధికారిక హోదా ఉన్న వ్యక్తికి సర్కారు బంగళా అందుబాటులో లేకపోవడం కేవలం ఒక గృహ సమస్య మాత్రమే కాదని, ఇది ఒక రకంగా ప్రభుత్వ వ్యవస్థలో నెలకొన్న సమన్వయ లోపానికి నిదర్శనమని సచివాలయ ఉద్యోగులు గుసగుసలాడుతున్నారు. అత్యున్నత అధికారిక హోదా ఉన్న వ్యక్తి నివాసం కోల్పోవడం ప్రభుత్వానికి పరోక్షంగా ఇబ్బందికర పరిణామంగా మారుతోంది.మంత్రులకు మరియు ఉన్నతాధికారులకు ఇళ్ల కేటాయింపుల విషయంలో నేరుగా ముఖ్యమంత్రి తుది నిర్ణయం తీసుకుంటారు. అయితే ప్రస్తుత క్షేత్రస్థాయి పరిస్థితిని గమనించినప్పుడు, అత్యున్నత అధికారి ఎదుర్కొంటున్న నివాస సమస్యను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వానికి హెడ్‌గా వ్యవహరించే చీఫ్ సెక్రటరీ అవసరాలను గుర్తించి, కుందన్‌బాగ్‌లోని అధికారిక బంగళాను తక్షణమే ఆయనకు కేటాయించాల్సిన బాధ్యత పెద్దల మీద ఉంది. దాదాపు నాలుగు వారాలుగా సీఎస్ ఎక్కడ ఉంటున్నారనే కనీస సమాచారం కూడా చాలామంది ఐఏఎస్ అధికారులకు పూర్తిగా తెలియకపోవడం గమనార్హం. కేవలం తాత్కాలిక బసల మీద ఆధారపడటం వల్ల అధికారిక విధులకు కూడా ఆటంకం కలిగే అవకాశం ఉంది. ఈ అంశంపై ప్రభుత్వ పెద్దలు జోక్యం చేసుకుని, బంగళాను ఖాళీ చేయించి చీఫ్ సెక్రటరీకి అప్పగిస్తారా లేక వేరే ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తారా అనేది ప్రస్తుతం రాష్ట్ర రాజకీయ మరియు అధికార వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తున్న ప్రధాన విషయంగా మారింది.రాష్ట్ర పరిపాలనా యంత్రాంగానికి గుండెకాయ లాంటి సచివాలయంలో చీఫ్ సెక్రటరీ పాత్ర అత్యంత కీలకం. అలాంటి కీలక పదవిలో ఉన్న వ్యక్తికి నగరంలో శాశ్వత నివాసం లేకపోవడం, ప్రభుత్వం కేటాయించిన అధికారిక బంగళా కూడా అన్యాక్రాంతం కావడం పరిపాలనా వైఫల్యానికి అద్దం పడుతోంది. సీఎస్‌కు అఫీషియల్ రెసిడెన్సీ లేకపోవడం వల్ల విదేశీ లేదా అంతరాష్ట్ర ప్రతినిధులు కలిసే సందర్భాల్లోనూ ప్రొటోకాల్ పరమైన ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉంది. ప్రజాధనంతో నిర్మించిన ప్రభుత్వ భవనాలు ప్రజాప్రతినిధుల వ్యక్తిగత క్యాంప్ ఆఫీసులుగా మారడం సరికాదనే అభిప్రాయాలు మేధావి వర్గాల నుంచి వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ సున్నితమైన అంశాన్ని తీవ్రంగా పరిగణించాలి. సీఎస్ సంజయ్ జాజు ఎదుర్కొంటున్న ఈ గృహ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించి, ఆయన గౌరవానికి తగిన విధంగా అధికారిక బంగళాను వెంటనే ఆయన హ్యాండోవర్ చేసేలా చూడాలి. లేనిపక్షంలో ప్రభుత్వంలో ఉన్నతాధికారుల పట్ల అనుసరిస్తున్న తీరుపై మరింత వ్యతిరేకత వచ్చే అవకాశం లేకపోలేదు.

# బిజినెస్

## పసిడి రుణాలు 30 లక్షల కోట్లు!




**ముంబై :** బంగారం తాకట్టుపై రుణాలు తీసుకునేవారి సంఖ్య భారీగా పెరుగుతున్నది. ప్రస్తుతం రూ.18 లక్షల కోట్ల స్థాయిలో ఉన్న బంగారం రుణాలు వచ్చే రెండేండ్లలో రూ.30 లక్షల కోట్లకు చేరుకోనున్నట్టు తాజా సర్వేలు అంచనావేస్తున్నాయి.
బంగారం తాకట్టుపై రుణాలు ఇచ్చే ఆర్థిక సంస్థల్లో నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ (ఎన్‌బీఎఫ్‌సీ)లు దూసుకుపోతున్నాయని దేశీయ రేటింగ్ ఏజెన్సీ ఇక్రా వెల్లడించింది. పసిడి రుణాల మంజూరులో బ్యాంకుల కంటే బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు(ఎన్‌బీఎఫ్‌సీ)లు వేగంగా వృద్ధిని నమోదు చేసుకుంటున్నాయని పేర్కొంది. వీటి నిర్వహణలోని ఆస్తులు వచ్చే రెండేండ్లలో 35 శాతం మేర పెరుగనుండగా, మొత్తం బకాయిల్లో గతేడాది 22 శాతంగా ఉండగా, వచ్చే రెండేండ్లలో ఇది 23 శాతానికి ఎగబాకనున్నదని తెలిపింది. బ్యాంకులతో పోలిస్తే ఎన్‌బీఎఫ్‌సీలు బంగారం తాకట్టుపై రుణాలు విరివిగా మంజూరు చేస్తున్నాయని, వీటి వృద్ధి సరాసరిగా 30 శాతం నుంచి 35 శాతానికి ఎగబాకుతున్నదని వెల్లడించింది. గడిచిన ఆర్థిక సంవత్సరంలో వార్షిక వృద్ధిరేటు 38 శాతంగా ఉండగా, వీటిలో బ్యాంకులు 35 శాతం వృద్ధిని నమోదు చేసుకోగా, ఎన్‌బీఎఫ్‌సీలు 54 శాతం పెరుగుదల కనిపించింది. రిటైల్ రంగంపై ఎన్‌బీఎఫ్‌సీలు మరింత దృష్టి సారించడం వల్లనే బంగారం రుణాలు భారీగా పెరిగాయని ఇక్రా వెల్లడించింది. బ్యాంకులతో పోలిస్తే ఎన్‌బీఎఫ్‌సీలు చిన్న స్థాయి నగరాల్లో సైతం తమ శాఖలను ఏర్పాటు చేయడంతో రుణాల లభ్యత మరింత సులువు అయింది.

## కోలుకున్న స్టాక్ మార్కెట్లు




**ముంబై :** దేశీయ స్టాక్ మార్కెట్లు భారీగా లాభపడ్డాయి. బ్లూచిప్ సంస్థల షేర్ల నుంచి లభించిన మద్దతుతోపాటు విదేశీ మదుపర్లు పెట్టుబడులు పెట్టడంతో ఇరు సూచీలు ఒక్క శాతానికి పైగా ఎగబాకాయి. ఇంట్రాడేలో వెయ్యి పాయింట్లకు పైగా లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 888.68 పాయింట్లు లేదా 1.16 శాతం ఎగబాకి 77,654.60 పాయింట్ల వద్ద స్థిరపడింది. మరో సూచీ ఎన్‌ఎస్ఈ నిఫ్టీ సైతం 264.85 పాయింట్లు లేదా 1.10 శాతం అందుకొని 24,250.20 వద్ద ముగిసింది. వడ్డీరేట్లపై అమెరికా ఫెడరల్ రిజర్వు నిర్ణయానికి ముందు మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు భారీగా లాభపడ్డాయని జియోజిట్ ఫైనాన్షియల్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు.

# ఇక ఇంటి నిర్మాణం ఖరీదే

**పీవీసీ ఉత్పత్తుల ధరలు ప్రియం?**
**కొత్త దిగుమతి నిబంధనల్ని తెచ్చిన కేంద్రం**
**పెరుగనున్న వాటర్ పైపులు, ప్లంబింగ్ ఫిటింగ్స్, ఎలక్ట్రిక్ కేబుల్స్ ఖర్చులు**
**వ్యవసాయం, మౌలిక రంగంపైనా ప్రభావం**
**ఎంఎస్ఎంఈలకు దెబ్బ: జీటీఆర్ఐ**



**న్యూఢిల్లీ :** కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఒక్క నిర్ణయం ఎన్నో పరిశ్రమలను, మరెన్నో రంగాలను కుదేలు చేస్తున్నది. ఇండ్ల దగ్గర్నుంచి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌దాకా ఖరీదెక్కుతున్నాయి. సస్పెన్షన్ గ్రేడ్ పాలీవినైల్ క్లోరైడ్ (ఎస్-పీవీసీ) ముడి సరుకు దిగుమతులపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డీజీఎఫ్‌టీ) కనీస దిగుమతి ధర (ఎంఐపీ) నిబంధనను విధించింది. దీంతో వాటర్ పైపులు, ఇతర ప్లంబింగ్ ఫిట్టింగ్స్, విద్యుత్తు కేబుల్స్ తయారీ ఖర్చులు పెరిగిపోనున్నాయి. వీటన్నిటి తయారీకి ఎస్-పీవీసీ ముడి సరుకే ఆధారం మరి.

### ఇదీ సంగతి..

గ్లోబల్ ట్రేడ్ రిసెర్చ్ ఇనీషియేటివ్ (జీటీఆర్ఐ) వివరాల ప్రకారం.. డీజీఎఫ్‌టీ ఇటీవలి నోటిఫికేషన్‌తో ఎస్-పీవీసీ ముడి సరుకు పదార్థాల దిగుమతులు ఉచితం నుంచి ఆంక్షల పరిధిలోకి వచ్చాయి. ధర, బీమా, రవాణా విలువతో కలిపి కిలో 0.766 డాలర్లు (ప్రస్తుతం డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ ప్రకారం రూ.73.39) లేదా అంతకంటే తక్కువగా ఉన్న పీవీసీ ముడి సరుకు దిగుమతులకు ఈ ఆంక్షలు వర్తిస్తాయి. దీంతో ఈ దిగుమతులకు ఇకపై కస్టమ్స్ సుంకాలుంటాయి. అలాగే డీజీఎఫ్‌టీ నుంచి లైసెన్స్ కూడా తప్పనిసరి. అయితే కిలో విలువ 0.766 డాలర్లకు మించి ఉన్న సరుకు దిగుమతులు ఎప్పట్లాగే ఉచితం. ఈ నిబంధనలు వచ్చే 6 నెలలపాటు అమల్లో ఉంటాయి. ఈ క్రమంలో ఇంటి నిర్మాణ వ్యయాలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన ఖర్చులు పెరుగుతాయని ఇండస్ట్రీ వర్గాలు చెప్తున్నాయి. ఇండ్లలో వాడే వాటర్ సైప్లై పైపులు, ఇతర ఫిట్టింగ్స్, ఎలక్ట్రికల్ కేబుల్స్ తయారీకి డీజీఎఫ్‌టీ పెట్టిన పరిమితి లోపున్న ఈ పీవీసీ ముడి సరుకునే ఎక్కువగా వినియోగిస్తున్నారు.
కేంద్రం తెచ్చిన నిబంధనలతో రిలయన్స్ ఇండస్ట్రీస్, కెమ్‌ప్లాస్ట్ సన్మార్, డీసీఎం శ్రీరామ్ వంటి దేశీయంగా ఉన్న బడా పీవీసీ ముడి సరుకు తయారీదారులకే లాభమని పరిశ్రమ నిపుణులు పేర్కొంటున్నారు. పెరిగే డిమాండ్‌కు తగ్గట్టు ఆయా కంపెనీలు ధరలు పెంచినా ఆశ్చర్యపోనక్కర్లేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇదే జరిగితే పీవీసీ పైపులను ఎక్కువగా వాడే వ్యవసాయం, నిర్మాణ, మౌలిక రంగాలకు దెబ్బేనని హెచ్చరిస్తున్నారు.

### ఎంఎస్ఎంఈలకు నష్టం

పీవీసీ పైపులు, ఫిట్టింగ్స్, కేబుల్స్, స్ప్రింగ్ పైప్స్, ఫిల్మ్స్, పాదరక్షలు, వైద్య ఉత్పత్తులు తదితరాలను తయారు చేసే ఎంఎస్ఎంఈలకు ప్రభుత్వ నిర్ణయం ప్రధానంగా నష్టాన్ని కలిగిస్తుందని ఎక్స్‌పర్ట్స్ చెప్తున్నారు. ముడి సరుకు వ్యయం భారంగా మారుతుందని అంటున్నారు. చివరకు ఆయా ఉత్పత్తుల ధరలను పెంచాల్సి వస్తుందని, అది అంతిమంగా వినియోగదారులకే దెబ్బని వివరిస్తున్నారు. నిజానికి చౌకగా విదేశాల నుంచి దేశీయ మార్కెట్‌లోకి వస్తున్న ఈ పీవీసీ ముడి సరుకుతో స్థానికంగా ఉత్పత్తి చేస్తున్న సంస్థలు నష్టపోతున్నాయని, వారికి మద్దతు ఇచ్చేందుకు, ధరల స్థిరీకరణ, నాణ్యమైన ఉత్పత్తులను పెంచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని కేంద్రం వివరిస్తున్నది. అయితే ఈ ఆంక్షలతో దిగుమతులు తగ్గకపోగా, అదనపు భారం వల్ల ఆయా ఉత్పత్తుల ధరలు దేశీయ మార్కెట్‌లో పెరిగి వినియోగదారులే నష్టపోయే అవకాశాలున్నాయని జీటీఆర్ఐ అంటున్నది. దేశీయ డిమాండ్‌కు తగ్గ పీవీసీ ముడి సరుకు స్థానికంగా ఉత్పత్తి కాలేకపోతుండటమే ఇందుకు కారణమని చెప్తున్నది.
గత ఆర్థిక సంవత్సరం (2025-26)లో దాదాపు 1.63 బిలియన్ డాలర్ల విలువైన పీవీసీ ముడి సరుకు భారత్‌లోకి దిగుమతి.
చైనా నుంచే భారత్‌కు ఎక్కువగా దిగుమతులు. తర్వాత స్థానంలో జపాన్, తైవాన్, కొరియా, మెక్సికో, ఇండోనేషియా, థాయిలాండ్, అమెరికా, సింగపూర్, వియత్నాం.
ఆయా దేశాల నుంచి భారత్‌కు వచ్చే పీవీసీ ముడి సరుకు సగటు దిగుమతి ధరలు కిలోకు 0.65 డాలర్ల నుంచి 0.75 డాలర్లదాకా ఉన్నాయి. ఏటా భారత్‌లో సుమారు 4.7 మిలియన్ మెట్రిక్ టన్నుల పీవీసీ ముడి సరుకు వినియోగం. ఇందులో సస్పెన్షన్ గ్రేడ్ పీవీసీ ముడి సరుకు వాటా దాదాపు 4.5 మిలియన్ మెట్రిక్ టన్నులు. దేశీయ ఉత్పాదక సామర్థ్యం 1.7 మిలియన్ మెట్రిక్ టన్నులే. డిమాండ్‌లో ఇది 36 శాతానికి మాత్రమే సమానం. ఫలితంగా 64 శాతం అవసరాలు దిగుమతుల ద్వారానే తీరుతున్నాయి.

## చిప్ ఇండస్ట్రీలో చైనా సంచలనం

**ఏఎస్ఎంఎల్ ఆధిపత్యానికి డ్రాగన్ బ్రేక్?**
**దేశీయంగా డీయూవీ లితోగ్రఫీ మెషీన్ల తయారీ**



**బీజింగ్ :** ఉత్పాదక రంగాన్ని కొత్త పుంతలు తొక్కించే చైనా.. చిప్ ఇండస్ట్రీలో సంచలనం సృష్టించింది. ఎన్నో ఏండ్లుగా సెమీకండక్టర్ పరిశ్రమలో ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్న డచ్ కంపెనీ ఏఎస్ఎంఎల్‌కు చెక్ పెట్టింది మరి. ప్రపంచంలో చిప్‌ల తయారీలో అత్యంత అధునాతన లితోగ్రఫీ మెషీన్లను ఏఎస్ఎంఎల్ మాత్రమే వినియోగిస్తున్నదని అంచనా. అయితే ఈ అంచనాలను తారుమారు చేస్తూ డ్రాగన్ కంట్రీ పెద్ద ఎత్తున ఇమ్మర్షన్ డీప్ అల్ట్రావాయిలెట్ (డీయూవీ) లితోగ్రఫీ మెషీన్లను స్థానికంగా అభివృద్ధి చేస్తున్నదిప్పుడు. ప్రభుత్వ రంగ సంస్థ షాంఘై ఐషెంగ్నా ఎలక్ట్రానిక్ టెక్నాలజీ గ్రూప్ ఈ డీయూవీ మెషీన్లను తయారు చేస్తున్నది. వివిధ ప్రధాన చైనీస్ లితోగ్రఫీ స్టార్టప్‌లకు చెందిన ఇంజినీరింగ్ బృందాల సహకారం తీసుకుంటున్నట్టు చెప్తున్నారు.

### ధరలు తగ్గుతాయా?

ప్రస్తుతం ఎన్నో రంగాలు చిప్‌ల వినియోగంపైనే ఆధారపడి ఉన్నాయి. అయితే అమెరికా, తైవాన్, దక్షిణ కొరియా, ఐరోపా దేశాలదే తయారీలో హవా. ఈ క్రమంలో చైనా ఎంట్రీ మిక్కిలి ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నది. మాన్యుఫ్యాక్చరింగ్‌లో చైనా దూకుడు గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దీంతో చైనా చిప్‌లు మార్కెట్‌లోకి అందుబాటులోకి వస్తే భారీగా ధరలు తగ్గుతాయన్న అంచనాలు నెలకొన్నాయి. నిజానికి చిప్‌ల తయారీకి కావాల్సిన అన్ని వనరులు చైనాలో పుష్కలంగా ఉన్నాయి. ఈ క్రమంలో చైనాలో డీయూవీ లితోగ్రఫీ మెషీన్లు మార్కెట్‌లోకి వస్తే చిప్ ఇండస్ట్రీ రూపురేఖలే మారిపోగలవన్న అంచనాలు గట్టిగానే వినిపిస్తున్నాయి. అయితే డీయూవీ మెషీన్లు ఇంకా టెస్టింగ్ దశలోనే ఉన్నాయని సంబంధిత వర్గాలు చెప్తున్నాయి.

# వైస్ కెప్టెన్‌గా ఎంపికైన వైభవ్ సూర్యవంశీ



భారత యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ మరో అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నాడు. జింబాబ్వే పర్యటనలో 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు అందుకున్న కొద్ది రోజులకే, భారత దేశవాళీ క్రికెట్‌లో ప్రతిష్ఠాత్మకమైన దులీప్ ట్రోఫీ 2026 కోసం ప్రకటించిన ఈస్ట్ జోన్ జట్టుకు వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. కేవలం 15 ఏళ్ల వయసులోనే భారత జట్టులో చోటు సంపాదించిన వైభవ్ ఇప్పటివరకు ఎనిమిది ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు మాత్రమే ఆడినా, భారత క్రికెట్ భవిష్యత్తు స్టార్‌గా గుర్తింపు పొందుతున్నాడు.
జూలై 29న ప్రకటించిన 15 మంది సభ్యుల ఈస్ట్ జోన్ జట్టుకు భారత వికెట్‌కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ కెప్టెన్‌గా ఎంపిక కాగా, వైభవ్ సూర్యవంశీకి వైస్ కెప్టెన్ బాధ్యతలు అప్పగించారు.
ఈ జట్టులో భారత స్టార్ పేసర్ మహ్మద్ షమీ, ముకేశ్ కుమార్, షాబాజ్ అహ్మద్, అభిమన్యు ఈశ్వరన్, అనుకుల్ రాయ్, విరాట్ సింగ్ తదితరులు కూడా చోటు దక్కించుకున్నారు.
దులీప్ ట్రోఫీ 2026 ఈస్ట్ జోన్ జట్టు: అభిమన్యు ఈశ్వరన్, సుదీప్ కుమార్ ఘరామి, షాబాజ్ అహ్మద్, సూరజ్ సింధు జైస్వాల్, మహ్మద్ షమీ, ముకేశ్ కుమార్, ఇషాన్ కిషన్ (కెప్టెన్), కుమార్ కుషాగ్ర, శిఖర్ మోహన్, అనుకుల్ రాయ్, విరాట్ సింగ్, సుభ్రాంశు సేనాపతి, వైభవ్ సూర్యవంశీ (వైస్ కెప్టెన్), దెనిష్ దాస్, అభిజిత్ సర్కార్.
స్టాండ్‌బై ఆటగాళ్లు: ఆయుష్ లోహరుకా, శ్రీదామ్ పాల్, సాంబిత్ ఎస్. బరాల్, శరణ్‌దీప్ సింగ్, స్వస్తిక్ సమల్.
కాగా, దులీప్ ట్రోఫీ ఆగస్ట్ 23 నుండి సెప్టెంబర్ 10 వరకు జరుగనుంది. 23నే ప్రారంభం కానున్న తొలి క్వార్టర్ ఫైనల్లో ఈస్ట్ జోన్ జట్టు నార్త్ ఈస్ట్ జోన్‌తో తలపడనుంది. ఆగస్ట్ 15 నుండి 27 మధ్యలో టీమిండియా శ్రీలంక పర్యటనలో రెండు టెస్ట్ మ్యాచ్‌లు ఆడనున్నప్పటికీ.. టెస్ట్ జట్టులో ఇషాన్, వైభవ్‌కు చోటు దక్కని విషయం తెలిసిందే.

# బంగ్లాదేశ్‌కు కొత్త కెప్టెన్



2027 ఐసీసీ వన్డే ప్రపంచకప్‌కు ముందు బంగ్లాదేశ్ క్రికెట్ జట్టులో కీలక మార్పు చోటుచేసుకుంది. వన్డే జట్టుకు కొత్త కెప్టెన్‌గా సీనియర్ బ్యాటర్ లిట్టన్ దాస్ నియమితుడయ్యాడు. ఈ విషయాన్ని ఆ దేశ క్రికెట్ బోర్డు అధికారికంగా ప్రకటించింది. ఇటీవలి కాలంలో మెహిదీ హసన్ మిరాజ్ సారథ్యంలో జట్టు ఆశించిన ఫలితాలు సాధించకపోవడంతో నాయకత్వంలో మార్పు చేయాలని బోర్డు నిర్ణయించింది.
లిట్టన్ దాస్‌కు నాయకత్వ అనుభవం కూడా బాగానే ఉంది. గతంలో బంగ్లాదేశ్ వన్డే జట్టుకు తాత్కాలిక కెప్టెన్‌గా వ్యవహరించిన ఆయన, 2021 నుంచి 2026 వరకు టీ20 జట్టుకు పూర్తి స్థాయి కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. ఒక టెస్టులో కూడా జట్టును నడిపించాడు.
ఈ ఏడాది డిసెంబరులో దక్షిణాఫ్రికా పర్యటనలో జరిగే వన్డే సిరీస్ నుంచి లిట్టన్ దాస్ అధికారికంగా కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టనున్నాడు. దాస్ వన్డే, టీ20 జట్లకు నాయకత్వం వహించనుండగా.. నజ్ముల్ హసన్ షాంటో టెస్ట్ జట్టు సారథిగా ఉన్నాడు. బంగ్లాదేశ్ తాజాగా జింబాబ్వే పర్యటనలో ఘోరంగా విఫలమైన విషయం తెలిసిందే. ఆగస్ట్‌లో ఈ జట్టు ఆస్ట్రేలియాలో రెండు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది.

# స్పోర్ట్స్

## ఐపీఎల్ బిజినెస్ విలువ 20 బిలియన్ డాలర్లు.. టాప్ బ్రాండ్‌గా ఆర్సీబీ





ఇండియన్ ప్రీమియర్ లీగ్ విలువ తొలిసారి 20 బిలియన్ డాలర్ల (1.9 లక్షల కోట్లు) మార్క్‌ను దాటేసింది. అదే విధంగా ఐపీఎల్ (ఖూా 2026)లో టాప్ బ్రాండ్‌గా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు నిలిచింది. వరుసగా రెండు సీజన్లలో కప్పును సొంతం చేసుకున్న ఆర్సీబీ తన మార్కెట్‌ను పెంచుకుంది. ప్రస్తుతం ఆర్సీబీ విలువ 300 మిలియన్ డాలర్లకుపైగా ఉంది. 2026లో ఐపీఎల్ విలువను హౌలిహాన్‌లోకి స్టడీ చేసి నివేదికను విడుదల చేసింది. గతేడాదితో పోలిస్తే లీగ్ బిజినెస్ విలువ 11.4 శాతం పెరిగినట్లు పేర్కొంది.
మూడేళ్ల కిందట ఐపీఎల్ బిజినెస్ విలువ 15.4 బిలియన్ డాలర్లు (రూ.1.47 లక్షల కోట్లు) ఉండేది.
2025 నాటికి 18.5 బిలియన్ డాలర్లు (రూ. 1.75 లక్షల కోట్లు)
ఈ ఏడాది ఐపీఎల్ బిజినెస్ విలువ 20.6 బిలియన్ డాలర్లు (రూ. 1.90 లక్షల కోట్లు)కు పెరిగింది.
మీడియా హక్కులు, స్పాన్సర్‌షిప్‌లు, టికెట్ల విక్రయాలు కలిపి మొత్తం ఆదాయం 1.8 బిలియన్ డాలర్లు (రూ. 1.70 లక్షల కోట్లు) దాటిందని నివేదిక అంచనా వేసింది.
విలువ పరంగా తొలి స్థానంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఉండగా.. ఆ తర్వాత వరుసలో ముంబయి ఇండియన్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్, చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్, లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ ఉన్నాయి.




## రెండు భాగాలుగా అల్లు అర్జున్ 'రాకా'.. అట్లీ ఏం ప్లాన్ చేస్తున్నాడు?

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్-వరల్డ్ ప్రాజెక్ట్ 'రాకా' సినిమాకు సంబంధించి ఓ సరికొత్త వార్త ఫిలింనగర్ సర్కిల్స్‌లో వైరల్ అవుతోంది. అనౌన్స్‌మెంట్‌తోనే భారీ అంచనాలను రేకెత్తించిన ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా సాగుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఒక క్రేజీ అప్‌డేట్ బయటకు వచ్చింది. మీడియా కథనాల ప్రకారం, 'రాకా' చిత్రాన్ని మేకర్స్ సింగిల్ పార్ట్‌గా కాకుండా రెండు భారీ భాగాలుగా తెరకెక్కించాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. అంతేకాకుండా ఈ రెండు భాగాలను కలిపి ఏకంగా రూ.1000 కోట్ల భారీ బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నట్లు సమాచారం. ఈ రెండు భాగాలలోనూ ఇద్దరు స్టార్ హీరోయిన్లు అలరించనున్నారు. ఒక భాగంలో అల్లు అర్జున్ సరసన బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొణ్ నటిస్తుండగా, మరో భాగంలో టాలెంటెడ్ నటి మృణాల్ ఠాకూర్ ప్రధాన పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. ఇక కథాంశం విషయానికొస్తే, అట్లీ ఈ చిత్రాన్ని అత్యంత వైవిధ్యంగా ప్లాన్ చేశారు. ఒక పార్ట్‌ను పూర్తిగా హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్ మరియు ఫాంటసీ ఎలిమెంట్స్‌తో తెరకెక్కిస్తుండగా, మరో పార్ట్‌ను పూర్తిగా భిన్నమైన ఫ్యూచరిస్టిక్ ప్రపంచంలో నడిచేలా రూపొందిస్తున్నారట. ఇందులో హిస్టారికల్ నేపథ్యంలో వచ్చే భాగంలో దీపికా పదుకొణ్ నటిస్తుందని తెలుస్తోంది. వీటితో పాటు ఈ చిత్రంలో బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ ఒక ప్రత్యేక అతిథి పాత్రలో కనిపించనున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఇప్పటికే అట్లీ దర్శకత్వంలో షారుఖ్ నటించిన 'జవాన్' బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించడంతో, ఈ చిత్రంలోనూ ఆయన నటిస్తే సినిమా స్థాయి మరింత పెరుగుతుందని అభిమానులు భావిస్తున్నారు.



# గంగ యాక్షన్

గంగ రంగంలోకి దిగి, ఏ రేంజ్‌లో విలన్ల భరతం పట్టాడో తెలుసుకోవాలంటే 'భోగి' సినిమా చూడాల్సిందే. గంగ ఎవరంటే హీరో శర్వానంద్. సంపత్ నంది దర్శకత్వంలో కేకే రాధామోహన్ నిర్మిస్తున్న ఈ చిత్రం క్లైమాక్స్‌ని ఇటీవల చిత్రీకరించారు. ఇందులో భాగంగా తెరకెక్కించిన భారీ యాక్షన్ షూట్‌లో శర్వానంద్, 800 మందికి పైగా జూనియర్ ఆర్టిస్టులు పాల్గొన్నారు. 20 రోజులకు పైగా ఈ చిత్రీకరణ జరిగింది. ఈ యాక్షన్ సీక్వెన్స్‌ను స్టంట్ కొరియోగ్రాఫర్ దిలీప్ సుబ్బరాయన్ డిజైన్ చేశారు. ప్రొడక్షన్ డిజైనర్ కిరణ్ కుమార్ మన్నె రూపొందించిన భారీ సెట్‌లో చిత్రీకరించారు. "ఈ షెడ్యూల్ కోసం మూడు నెలలు ప్రీ- ప్రొడక్షన్ పనులు నిర్వహించాం. ఈ యాక్షన్ ఎపిసోడ్ ప్రేక్షకుల ఒళ్లు జలదరించేలా చేస్తుంది. గంగ పాత్ర కోసం శర్వానంద్ ప్రతిరోజూ రెండున్నర గంటలకు పైగా మేకప్ వేసుకోవాల్సి వచ్చేది. మేకప్ తొలగించడానికి గంట పట్టేది. ఈ పాత్ర కోసం శర్వా ట్రాన్స్‌ఫార్మ్ అయిన విధానం, ఆయన నటన, యాక్షన్ ఎపిసోడ్స్ ప్రధాన ఆకర్షణలుగా నిలుస్తాయి. 1960 నేపథ్యంలో తెలంగాణ--మహారాష్ట్ర సరిహద్దులోని ఓ ఫిక్షనల్ విలేజ్‌లో ఈ కథ సాగుతుంది. గ్రామీణ నేపథ్యం, బలమైన భావోద్వేగాలు, భారీ యాక్షన్‌తో రూపొందిస్తున్న ఈ చిత్రం ప్రేక్షకులకు సరికొత్త అనుభూతినిచ్చేలా ఉంటుంది" అని చిత్రబృందం పేర్కొంది. అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రం తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో రిలీజ్ కానుంది. ఈ చిత్రానికి సంగీతం: భీమ్స్, కెమెరా: కిషోర్ కుమార్ అరోకియా, సమర్పణ: లక్ష్మి రాధామోహన్.

# గారాల తనయ సంపూర్ణ



వెంకటేష్ కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఆదర్శకుటుంబం హౌస్ నెం: 47' అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతున్నది. ఈ నేపథ్యంలో ఈ సినిమాలోని పాత్రల్ని పరిచయం చేస్తూ ప్రచార కార్యక్రమాల్ని ముమ్మరం చేశారు. ఇటీవలే చిట్టిబాబు పాత్రలో వెంకటేష్‌ను, స్వర్ణ పాత్రలో కథానాయిక శ్రీనిధిశెట్టిని పరిచయం చేసిన విషయం తెలిసిందే. బుధవారం 'సంపూర్ణ' పాత్రలో యువినా పార్థవిని ఇంట్రడ్యూస్ చేస్తూ కొత్త పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఇందులో చిట్టిబాబు, స్వర్ణ దంపతుల గారాల కూతురిగా సంపూర్ణ కనిపిస్తుందని.. అల్లరి, అమాయకత్వం, చిలిపితనం కలబోసిన ఆమె పాత్ర నవ్వుల్ని పండిస్తుందని, కుటుంబంలో అనుకోని సంఘటనలకు కూడా కారణమవుతుందని మేకర్స్ తెలిపారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ (చినబాబు) ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



# పళ్లబురుసు పంచే వినోదం

తెలంగాణ గ్రామీణ కథాంశంతో రూపొందుతున్న చిత్రం 'పళ్లబురుసు'. 'బలగం'ఫేమ్ సుధాకర్ రెడ్డి, మురళీధర్‌గౌడ్ ప్రధాన పాత్రధారులు. ఉదయ్‌చౌహాన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఆగస్ట్ 14న ప్రేక్షకుల ముందుకురానుంది. బుధవారం టీజర్‌ను హీరో నాగచైతన్య విడుదల చేశారు. వేపపుల్లతో పళ్లు తోముకుంటూ పొలాల వెంట నడుస్తూ పోతున్న పెద్దాయన సుధాకర్ రెడ్డిని చూసి గ్రామ యువకులు 'తాత.. ఇంకా పళ్లబురుసు తీయలే' అని అడగటం, మరో యువకుడు 'ఏం తాత.. మళ్ల యాప బురుసు పెట్టివవ్..' అంటూ ఆటపట్టించే సన్నివేశాలతో టీజర్ ఆద్యంతం వినోదభరితంగా సాగింది. పల్లెటూరి మనుషులు, అక్కడి వాతావరణం, విచిత్రమైన పాత్రలతో ఆకట్టుకుంది. తెలంగాణ పల్లె నేపథ్యంలో సాగే కామెడీ ఎంటర్‌టైనర్ ఇదని, ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభిస్తున్నదని మేకర్స్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్, ఎపిక్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967